అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 306 | 17-12-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి



2 లో..

- అవసరమైన 200 ఎకరాల భూమి ఇస్తాం
- ట్రాన్సిట్ క్యాంపస్‌లో వెంటనే తరగతులు ప్రారంభం
- ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు
- జిల్లాలకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు
- 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సిఎం రేవంత్ వినతి



హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు.

### మోడీతో భేటీ అంశాలు బయటకు

## ఎలా వచ్చాయి?

**ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా**

తెలంగాణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపతేంపై దృష్టి సారించడం లేదని ఇటీవల ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశం లో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు.



2

### పోలీసులకు చిక్కిన

## 17మంది మావోలు

**పట్టుబడ్డ వారిలో కీలక నేత చొక్కారావు?**

**ఆదిలాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది. మావోయిస్టు అధినేత చొక్కరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ )లో 15 మంది మావోయిస్టులు పోలీసులకు చిక్కారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్టు సమాచారం. అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

### దాడులపై మౌనం వహిస్తే ప్రతి

## దాడులు తప్పవు

**గ్రామాల్లో కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది**

**కామారెడ్డి జిల్లా బాధితులకు కెటిఆర్ పరామర్శ**

2





2

## ఉచిత బస్సుతో పెరిగిన ఆర్టీసీ ఆదాయం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి రాబడి పెరుగుతోందని తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి అన్నారు.

### నేషనల్ హెరాల్డ్ కేసులో

## సోనియా, రాహుల్‌లకు ఊరట

**న్యూఢిల్లీ,**



నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో వారిరువురితో పాటు మరో ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు మంగళవారం నిరాకరించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం లేదా పిఎంఎల్ఎ కింద ఇడి దాఖలు చేసిన ఫిర్యాదును ఎఫ్ఐఆర్ లేకుండా సమర్థించలేమని రోస్ అవెన్యూ కోర్టు పేర్కొంది. ఈ కేసులో ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని, దీంతో ఇడి చార్జిషీటుపై ముందస్తుగా స్పందించలేమని తెలిపింది. ÷శిషనల్ హెరాల్డ్ మాతృసంస్థ అయిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌ను మోసపూరితంగా స్వాధీనం చేసుకోవడానికి కుట్రపన్నారని ఆరోపిస్తూ సోనియా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ విదేశీ విభాగం చీఫ్ శామ్ పిట్రోడా సహా ఐదుగురిపై నెలలో నివేదికను దాఖలు చేసిన సంగతి తెలిసిందే.



2

## బిఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఐలఖీ) ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు.



2

## కెసిఆర్ వచ్చినా.. కెటిఆర్ పాదయాత్ర చేసినా ఏం లాభం

## పేరు మార్చడం దారుణం

**గాంధీ పేరును తొలగించాలన్న కుట్ర**


**దీనిపై దేశవ్యాప్త ఆందోళనలకు దిగుతాం**

**కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చారిత్రాత్మకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఇలాంటి పథకానికి పేరు మార్చి వికసిత భారత్ – జీ రామ్ జీగా ప్రస్తుతం నామకరణం చేశారని మంగళవారం న్యూఢిల్లీలో ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్ – బీజేపీ ఆలోచనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ నిప్పులు చెరిగారు. కేంద్ర – రాష్ట్ర నిధుల వాటా 40:60గా మార్చడంతో రాష్ట్రాలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో నిధులు లేకపోతే పథకం అమలు కష్టమయ్యే పరిస్థితి ఉందన్నారు. 125 రోజులు అంటూనే ఉపాధి హామీని అస్పష్టంగా మార్చారంటూ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకానికి దేవుడి పేరు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ కేంద్రం తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు.



6 లో..

## సిడ్నీ దాడి ఉగ్రవాది సాజిత్‌కు భారత పాస్‌పోర్టు

**అతను హైదరాబాద్ వాసిగా పేర్కొన్న పోలీసులు**

**స్టూడెంట్ వీసాపై వెళ్లి ఆస్ట్రేలియాలోనే నివాసం**

# మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?

### ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపతేంపై దృష్టి సారించడం లేదని ఇటీవల ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశం లో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారన్ని÷ర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నాం ́ని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# ఉచిత బస్సుతో పెరిగిన ఆర్టీసీ ఆదాయం

### తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి

**భద్రాచలం, అక్షరకలం ప్రతినిధి**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి రాబడి పెరుగుతోందని తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం భద్రాచలం ఆర్టీసీ డిపోను ఎండీ నాగిరెడ్డి సందర్శించారు. మొక్కలు నాటిన తరువాత బస్సులను పరిశీలించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోజూ 10 వేల బస్సుల్లో 60 లక్షల మందిని తరలిస్తున్నామని, వీరిలో దాదాపు 45 లక్షల మంది మహిళలు ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 250 కోట్లకు పైగా మహిళలు ఉచిత ప్రయాణం చేసినట్లు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు రూ. 8,500 కోట్లు ఆదా అయ్యిందని అన్నారు. రెండేళ్లలో 2,500 కొత్త బస్సులు కొనుగోలు చేశామని వెల్లడించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 800కు పైగా ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయని తెలిపారు. మూడేళ్లలో హైదరాబాద్ వ్యాప్తంగా.. అనంతరం గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తామని నాగిరెడ్డి తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

### వెల్లడించిన పార్టీ నేత హరీష్ రావు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఈ నెల 19న జరగాల్సిన బీఆర్‌ఎస్‌ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఐఅఖీ) ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.

# కెసిఆర్ వచ్చినా..కెటిఆర్ పాదయాత్ర చేసినా ఏం లాభం

### తెలంగాణలో బిఆర్ఎస్‌కు కాలం చెల్లిందన్న ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కెసిఆర్ బయటకు వచ్చినా..కెటిఆర్ పాదయత్ర చేసినా ఉపయోగ మేమిటని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు వచ్చినా చేసేదేమీ లేదన్నారు. కేటీఆర్ పాదయత్ర చేసి ఏం సాధిస్తారని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో చేయనిది సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్లలో చేశారని.. పాదయాత్ర చేస్తే కేటీఆర్‌కు ఈ విషయం అర్థమవుతుందన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌పై ఆది శ్రీనివాస్ నిప్పులు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫారం ఇచ్చినా కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎందుకు ఓడిపోయారంటూ సందేహం వ్యక్తం చేశారు. కేటీఆర్ తొలిసారి 171 ఓట్ల మెజార్టీతో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారని.. కానీ తాను మొదటి సారి 14,561 ఓట్లతో విజయం సాధించానని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. తండ్రి చాటు బిడ్డగా కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను కష్టపడి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అయితే కేసీఆర్ మనవడు అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యారని.. కానీ రేవంత్ మనవడు ప్రయివేట్ కార్యక్రమానికి వచ్చారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వివరించారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు.. మూడు దశల్లో జరుగుతున్నాయి. రేపటితో అంటే డిసెంబర్ 17వ తేదీ మూడో దశతో ఈ ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. అయితే రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కొన్ని స్థానాలను గెలుచుకుంది. ఈ ఫలితాలు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను స్పష్టం చేస్తున్నాయని కేటీఆర్ ఇప్పటికే ప్రకటించారు. రోవైపు డిసెంబర్ 19వ తేదీన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయలని హామీలు, తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలు, ఏపీ ప్రభుత్వం చేపట్టనున్న పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్ట్ అంశం, తెలంగాణలో ప్రాజెక్ట్ అంశాలను కేసీఆర్ ప్రస్తావించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మరోవైపు తెలంగాణలో పాదయాత్ర చేపట్టనున్నట్లు కేటీఆర్ ఇప్పటికే ప్రకటించారు. కేటీఆర్ చేపట్టే ఈ యాత్ర వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరదంటూ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శిస్తున్న విషయం విదితమే.

# దాడులపై మౌనం వహిస్తే ప్రతిదాడులు తప్పవు

## గ్రామాల్లో కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది

## కామారెడ్డి జిల్లా బాధితులకు కెటిఆర్ పరామర్శ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదన్నారు. పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోకపోతే తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా సోమార్‌పేట్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిట్ల బాలరాజు, అతని భార్య గంజి భారతిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు ఇష్టమొచ్చినట్టు దాడులకు తెగబడుతుంటే.. పోలీసులు నిశ్చేష్టులుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై చర్యలు తీసుకోకపోతే తాము కూడా తిరగబడాల్సి వస్తుందన్నారు. ఇక దాడికి ప్రతిదాడే సమాధానం అనుకుంటే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న అత్యంత





దారుణంగా ఉందన్నారు. డీజీపీ స్థాయి నుంచి కిందిస్థాయి పోలీస్ అధికారుల వరకు అందరికీ గుర్తు చేస్తున్నా.. మీకు జీతాలు ఇస్తున్నది ప్రజల సొమ్ముతోనే. రేవంత్ ఇంట్లో సొమ్ముతోనే, కాంగ్రెస్ సొమ్ముతోనే కాదు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదని హెచ్చరించారు. భారతి, బాలరాజులపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదుచేయాలన్నారు. ఆస్పత్రి పాలైన వారి కుటుంబాని ఆర్థిక సహాయం, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండేండ్లుగా బీఆర్ఎస్ కార్యకర్తకలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడు తున్నారని చెప్పారు. సూర్యాపేట, నల్లగొండలో బీఆర్ఎస్ అభ్యర్థులపై దాడి చేసి మూత్రం తాగించారన్నారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కార్యకర్త మల్లయ్య యాదవ్‌ను కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు, ఇంకో బీసీ సోదరుడి భార్య నామినేషన్ వేస్తే, అతడిని కిడ్నాప్ చేసి కోమటిరెడ్డి అనుచరులు చిత్ర హింసలు పెట్టారన్నారు. ఇన్ని అరాచకాలు జరిగినా పోలీసులు ఇప్పటికీ కేసు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ గుర్తుపెట్టుకుంటున్నామని, పోలీసులు డ్యూటీ సరిగ్గా చేయకపోతే తామే డ్యూటీ చేస్తామన్నారు. దాడికి ప్రతిదాడి అనే పరిస్థితే వస్తే తాము కూడా తిరగబడతామన్నారు. కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్ర గాయాల పాలై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భారతి, బాలరాజ్ కుటుంబానికి, ఇతర కార్యకర్తలకు అయ్యే పూర్తి వైద్య ఖర్చులను పార్టీనే భరిస్తుందని చెప్పారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని.. దాడికి తెగబడ్డ కాంగ్రెస్ గూండాలను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే డీజీపీ, ఎస్పీ కార్యాలయాల ముట్టడికైనా పిలుపునిస్తామన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామని చెప్పారు. సీఎం తన భాషతో కార్యకర్తలను రెచ్చగొట్టడం మానుకోవాలని, జరగబోయే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

### అవసరమైన 200 ఎకరాల భూమి ఇస్తాం

### ట్రాన్సిట్ క్యాంపస్‌లో వెంటనే తరగతులు ప్రారంభం

### ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు

### జిల్లాలకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు

### 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి


### కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సిఎం రేవంత్ వినతి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**



హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్డ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.





# ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డు

## 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిక




**న్యూయార్క్,**

అమెరికన్ టైకూన్, ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డును నెలకొల్పారు. వ్యక్తిగత సందప పరంగా మస్క్ ఏకంగా 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు . తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు. మస్క్ స్థాపించిన అంతరిక్ష సంస్థ స్పేస్‌ఎక్స్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరుకుని, ఐపీఓగా వచ్చే అవకాశం ఉందనే వార్తల నేపథ్యంలో ఆయన సంపద ఈ స్థాయికి పెరగడం విశేషం. వచ్చే ఏడాది స్పేస్‌ఎక్స్ పబ్లిక్‌లోకి వెళ్లడానికి సిద్ధమవుతోందని రాయిటర్స్ వార్తాసంస్థ గత వారం నివేదించిన విషయం తెలిసిందే. స్పేస్‌ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42శాతం వాటా ఉంది. ఈ సంస్థ వాల్యూ పెరగడంతో మస్క్ సంపద కూడా వృద్ధి చెందింది. ఒక్క రోజులోనే 168 బిలియన్ డాలర్లు పెరిగి సోమవారం మధ్యాహ్నం సమయానికి మస్క్ నికర సంపద దాదాపు 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఇక ఈ ఏడాది అక్టోబరులో మస్క్ నికర సంపద 500 బిలియన్ డాలర్లు దాటిన సంగతి తెలిసిందే. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగవుకు పడిపోయింది. ఆ తర్వాత మస్క్ సంపద పెరుగుతూ వస్తోంది. ఈ మూడేళ్లలోనే మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు దాటడం విశేషం. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ కుబేరుడు ఈ స్థాయిలో సంపదను ఆర్జించలేదు. మరోవైపు కార్పొరేట్ చరిత్రలోనే అత్యధిక జీతం అందుకుంటున్న సీఈవోగా మస్క్ రికార్డు క్రియేట్ చేశారు. జీతం కింద మస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో గత నెల జరిగిన టెస్లా వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో పే ప్యాకేజీలో కొత్త రికార్డు క్రియేట్ అయ్యింది. మస్క్‌కు ట్రిలియన్ డాలర్ల పే ప్యాకేజీ అందాలంటే ఆయన ముందు కొన్ని టా÷-గ్గ÷ట్లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం టెస్లా మార్కెట్ విలువ 1.4 ట్రిలియన్ల డాలర్లుగా ఉన్నది. అయితే ఆ మార్కెట్ విలువను ఆయన 8.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాల్సి ఉంటుంది. స్వీయ డ్రైవింగ్ చేస్తున్న లక్షల సంఖ్యలో రోబోట్యాక్సీ వాహనాలను ఆయన కమర్షియల్ ఆపరేషన్‌లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ఒకవేళ అన్నీ అనుకుట్లే సాగితే, ప్రపంచ కుబేరుడు మస్క్ ప్రపంచంలోనే తొట్టతొలి ట్రిలియనీర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఇంకా కొలిక్కిరాని ఫిరాయింపుల కేసు

## నిర్ణీత గడువు లేకపోవడంతోనే సమస్యలు

## రాజకీయ పార్టీల విన్యాసాలకు చెక్ పడాల్సిందే

**హైదరాబాద్,**

: తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు ఓ కొలిక్కి రాలేదు. ఈలోగా కేసును విచారించిన చీఫ్ జస్టిస్ గవాయ్ పదవీవిరమణ పొందారు. ఈ తీర్పు ..తద్వారా తీసుకునే నిర్ణయం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయిన అనుకున్నారు. కానీ స్పీకర్ వద్ద పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం ఎటూ తేలడం లేదు. సుప్రీం ఇచ్చిన మూడు నెలల గడువు అయిపోయింది. స్పీకర్ మరికొంత సమయం కోరారు. ఇప్పుడు దీనిపై ఏదైనా నిర్ణయం తీసుకుంటారా అన్న ఉత్కంఠ నెలకొంది. ఏదేని సభ్యుడు పార్టీ ఫిరాయించాడని భావిస్తే, ఆ సభ్యుడి మిగతా కాలానికి సభ్యత్వం రద్దుచేసే అధికారం రాజ్యాంగం స్పీకర్‌కు ప్రసాదించింది. పార్టీ ఫిరాయింపు అనర్హత పిటిషన్ స్పీకర్ ముందు పెండింగ్‌లో ఉన్న సమయంలో, సభ్యుడు స్వయంగా సభ్యత్వానికి రాజీనామా కూడా సమర్పించవచ్చు. ఈ రెండు సందర్భాల్లోనూ ఆ సభ్యుడు తిరిగి జరుగబోయే ఉప ఎన్నికలో లేదా సాధారణ ఎన్నికల్లో తనకు నచ్చిన రాజకీయ పార్టీ సభ్యుడిగా పోటీ చేయవచ్చు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పార్టీ మారిన సభ్యుడి సభ్యత్వ రద్దుకు మాత్రమే పరిమితమైంది. సభ్యత్వ రద్దు కాకుండా ఇతర చట్టపరమైన చర్యల గురించి ఎలాంటి ప్రస్తావన లేకుండటంతో పార్టీలు మారేవారు దానిని తమకనుకూలంగా మార్చుకుంటున్నారు. దీనికి భిన్నంగా ప్రజా



ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్లు, 8 నుంచి 10లో ప్రస్తావించిన నేరాలకు సంబంధించి శిక్షకు గురికాబడిన సభ్యుడు, 3 నుంచి 6 ఏండ్ల పాటు చట్టసభలకు పోటీ చేయడానికి అనర్హుడు. అయితే, ఈ అనర్హతను రద్దుచేసే లేదా కాలవ్యవధిని తగ్గించే అధికారం కేంద్ర ఎలక్షన్ కమిషన్‌కు ఆ చట్టం కట్టబెట్టింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద స్పీకర్ ముందు దాఖలైన ఫిర్యాదుల్లో తీర్పు తమకు వ్యతిరేకంగా వస్తుందని భావించి నాటి ఏపీ శాసనసభలోని ఆరుగురు సభ్యులు ముందుగానే తమ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దానితో అప్పటి స్పీకర్ వారి రాజీనామాలను ఆమోదిస్తూ ఎటువంటి తీర్పు ప్రకటించకుండా ఫిర్యాదులను మూసివేశారు. రాజీనామాలు ఆమోదించినా, భారత రాజ్యాంగంలో తదుపరి తీసుకోవలసిన శిక్షా నిబంధనల గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. దీంతో మరే విధమైన చర్యలు తీసుకోకుండా అనర్హత వేటు ఫిర్యాదులను మూసివేయవలసి వచ్చిందని స్పీకర్ ప్రకటించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలో ఏ విధంగానైతే కొన్నేండ్ల పాటు పోటీ చేయడానికి అనర్హత వేటు కల్పించబడిందో అదేవిధంగా లక్షల ఓటర్ల అభీష్టం మేరకు ఒక పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడి ఆ పార్టీకి రాజీనామా చేయ కుండా వేరొక రాజకీయ పార్టీలోకి ఫిరాయిస్తే ఆ సభ్యుడి సభ్యత్వం రద్దు చేయాలి. అంతేకాదు తిరిగి చట్టసభలకు పోటీ చేయడానికి అనర్హుడిగా ప్రకటించే హక్కును స్పీకర్‌కు కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేయాలి. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదును స్పీకర్ పరిష్కరించే కాలవ్యవధి కూడా రాజ్యాంగ సవరణ ద్వారా గడువు విధించాలి. అప్పుడే ఈ ఫిరాయింపుదారుల కట్టడి చేసినట్టవుతుంది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. వారి వ్యవహారం గత ఏడాదిన్నరగా ఎటూ తేలడం లేదు. సుప్రీం తీర్పు ఇచ్చినా కర్ర విరగకుండా..పాము చావకుండా అన్న రీతిలో సాగింది,. చట్ట సభలకు ఎన్నికైన వారు పార్టీలు మారే సందర్భంలో ఖచ్చితమైన నిబంధనలు ఉంటే తప్ప సభ్యుల్లో జవాబుదారీతనం పెరగదు. అధికారంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష పార్టీ సభ్యులను ప్రలోభపరిచే అవకాశం రాదు. అలాగే ప్రతిపక్ష పార్టీతో చేతులు కలిపి అధికార పక్ష పార్టీని అస్థిరపరచే కుట్రలకు అడ్డుకట్ట పడుతుంది. ఒకవేళ తాను ఎన్నుకోబడిన పార్టీ విధానాలు నచ్చకపోతే సభ్యుడు పార్టీకి రాజీనామా చేయాలి తప్ప పార్టీ మారడం ద్వారా ఓటర్ల తీర్పును కాలరాయరాదు. రాజకీయాల్లో సంస్కరణలు వస్తేనే ఇవన్నీ పరిష్కారం అవుతాయి. అందుకు రాజకీయ పార్టీలు సిద్దంగా లేవు. ప్రజలే ఈ డిమాండ్లను పార్టీల ముందుంచాలి. చర్చించడం ద్వారా చైతన్యం తేవాలి.

# బ్రెజిల్‌లో తుఫాన్ బీభత్సం

## బలమైన గాలులకు కుప్పకూలిన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ

**న్యూఢిల్లీ,**

బ్రెజిల్ బలమైన తుఫాను అతలాకుతలం చేసింది. బలమైన గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దక్షిణ బ్రెజిల్‌లోని రియో గ్రాండే డో సుల్ రాష్ట్రంలో గాలుల తీవ్రత అధికంగా ఉంది. ఈ గాలుల తీవ్రతకు మెట్రోపాలిటన్ ప్రాంతంలోని పోర్టో అలెగ్రే సమీపంలో గల గువైబా నగరంలో ఉన్న స్టాట్యూ అఫ్ లిబర్టీ విగ్రహం ఒక్కసారిగా నేలకూలిపోయింది. దాదాపు 24 మీటర్ల పొడవున్న ఈ విగ్రహం హవాన్ రిటైల్ దుకాణంలోని పార్కింగ్ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. అయితే, బలమైన గాలులకు అది ఒక్కసారిగా కూలి పార్కింగ్ ప్లేస్‌లో పడిపోయింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అక్కడ ప్రజలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విగ్రహం కూలుతున్న దృష్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక తుఫాన్ సమయంలో గాలి వేగం గంటకు 90 కిలోమీటర్లకు మించి నమోదైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. మెట్రోపాలిటన్ ప్రాంతమంతా తీవ్రమైన వాతావరణ హెచ్చరికలు జారీ అయ్యాయి.

# శ్రీవారి ఆలయంలో నేటినుంచి తిరుప్పావై సేవ

**తిరుమల**

ధనుర్మాసం సందర్భంగా తిరుమల శ్రీవారి అలయంలో సుప్రభాత సేవ బదులు తిరుప్పావై పాశురాలను ప్రవచిస్తారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం నుంచి నెల రోజుల పాటు సుప్రభాత సేవ రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించారు. ఈమేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం మధ్యాహ్నం 1:23 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. బుధవారం నుంచి తిరుప్పావై పాశురాలతో శ్రీవారికి మేలుకొలుపు జరుపుతున్నట్లు వివరించారు. ధనుర్మాసం సందర్భంగా మూల విరాట్టుకు బిల్వపత్రాలతో సహస్ర నామార్చన జరిపిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.



శ్రీవల్లి పుత్తూరు చిలుకలతో రోజూ స్వామి వారికి అలంకరణ చేస్తున్నట్లు తెలిపారు. శ్రీవారికి విశేష నైవేద్యాలుగా బెల్లం దోశ, శొండెలు, సీరా, పొంగల్ వంటి ప్రత్యేక ప్రసాదాలు నివేదన చేస్తున్నట్లు వివరించారు. భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామి వారికి ఏకాంతసేవ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిత లక్ష్యాల సాధన

## వైద్యారోగ్య రంగంలో ప్రమాణాలకు పెద్దపీట


## ప్రజల జీవన ప్రమాణ్యాలు నెంచే యత్నం

## సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు

## వైద్యా ప్రముఖులతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్

**అమరావతి,**

వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సూచనలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాల ద్వారా అంతిమంగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్య సమస్యల కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉందని అన్నారు. మంగళవారం సచివాలయంలో వైద్యారోగ్య రంగంలో అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో సీఎం చంద్రబాబు వీడియో



కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరులకు సంబంధించిన డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశామన్నారు. రియల్ టైమ్‌లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ద్వారా ఇంటిగ్రేట్ చేస్తున్నామని చెప్పారు. వివిధ అంశాల్లో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రివెంటివ్ వెల్ నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ ÷నాన్సింగ్ రిఫార్మ్స్ లాంటి కీలకమైన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలన్నారు. ఏపీలో మెడ్ టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నామని సీఎం తెలిపారు. రోగం వచ్చిన తర్వాత తీసుకునే జాగ్రత్తల కంటే ఆ జబ్బు రాకుండా ముందస్తుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ టెక్నాలజీస్‌పై దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. తద్వారా వైద్యారోగ్యంపై వ్యయాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. వైద్యారోగ్య రంగంలో మరింత వినూత్నంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు అత్యున్నత స్థాయి ఎక్స్‌పర్ట్ గ్రూప్ సలహాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రతీ రంగంలోనూ టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ ప్రమాణాలు తీసుకుని రావాలన్నదే తమ లక్ష్యమని స్పష్టంచేశారు. సామర్థ్యాల పెంపుతో పాటు ప్రజలకు అత్యున్నత సేవలు అందాలన్నారు. క్వాంటం, ఏఐతో రియల్ టైమ్ డేటా విశ్లేషణ లాంటి వాటి ద్వారా ప్రజలకు సేవలు అందాలని చెప్పారు. ప్రస్తుతం ఏఐ ద్వారా నాలెడ్జి వ్యవస్థీకృతం అయ్యిందన్నారు. గ్లోబల్ కమ్యూనిటీకి సేవలు అందించేలా ప్రస్తుతం అంతా సామర్థ్యాలను పెంచుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాగా... అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంలో యూఎస్ ఏఐడీఎస్ ప్రతినిధి పీటర్ పాయిట్, డబ్ల్యూహెచ్‌వో సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్, ఎఐజీ చైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ ప్రతినిధి ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, ఆర్తి అహుజా, రిజ్వాన్ కొయిటా, శ్రీకాంత్ నాదముని, గగన్ దీప్ కాంగ్, మార్గరెట్ ఎలిజిబెత్, నిఖిల్ టాండన్, ఇతర వైద్య నిపుణులు ఉన్నారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# పరకామణి లెక్కింపు ఇంకా పాతపద్దతేనా?

ఆధునీకరణ దిశగా సాగాలి...ఎఐ వినియోగం చేపట్టండి

ఎపి హైకోర్టు కీలక సూచనలు

అమరావతి,

టీటీడీ పరకామణి లెక్కింపును ఆధునీకరించాలని రాష్ట్ర హైకోర్టు సూచించింది. ఆధునికకాలంలో కూడా పాతపద్ధతిలో లెక్కింపు సరికాదని తెలిపింది. పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇరుపక్షాల న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఈ సందర్భంగా హైకోర్టు పలు కీలక సూచనలు చేసింది. తిరుమల శ్రీవారి పరకామణిలో జరిగే చోరీలను సాధారణ దొంగతనంగా చూడటానికి వీల్లేదని స్పష్టం చేసింది. కానుకల రూపేణా వచ్చిన సొమ్ము చోరీకి గురయితే కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని హైకోర్టు తెలిపింది. పరకామణిలో కానుకల లెక్కింపు పక్రియను ఆధునీకీకరించాల్సిన అవసరముందని వెల్లడించింది. మానవ ప్రమేయాన్ని తగ్గించి.. యంత్రాలు, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని తిరుమల తిరుపతి దేవస్థానానికి సూచించింది. టీటీడీలో ఇలాంటి చోరీ ఘటనలు జరుగుతున్నా కానుకలు లెక్కించేందుకు అదే పాత విధానాన్ని అనుసరించడం సరికాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. కానుకల లెక్కింపునకు సేవాభావంతో వచ్చిన భక్తులను దుస్తులు లేకుండా సోదాలు చేయడం, దొంగల్లా అవమానించడం తగదని పేర్కొంది. కానుకలు లెక్కింపునకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలని సూచించింది. ఈ క్రమంలోనే ఇరుపక్షాల న్యాయవాదులకు ఏపీ హైకోర్టు పలు సూచనలు చేసింది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**ముంబై,**

మార్కెట్లో బంగారం ధరలు కాస్తంత తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. హైదరాబాద్‌లో మంగళవారం నాటికి దేశంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1520 మేర తగ్గి.. రూ.1,33,860గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ గోల్డ్‌పై రూ.1,400 పతనమై.. రూ.1,22,700గా ఉంది. ఇక వెండి విషయానికొస్తే.. నిన్న ఆకాశాన్నంటిన వెండి ధరలు.. మంగళవారం కాస్త తగ్గాయి. ప్రస్తుతం.. కిలో వెండి రేటు రూ.2,11,000గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల మేలిమి పసిడి ధర రూ.1,34,730గా ట్రేడవుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి రేటు రూ.1,34,010గా ఉంది. సోమవారం భారీ స్థాయిలో గరిష్ఠ స్థాయికి ఎగబాకిన వెండి రేట్లు నేడు కాస్త తగ్గాయి. నిన్నటితో పోల్చగా.. కిలో వెండిపై రూ.3,900 మేర తగ్గింది. ప్రస్తుతం.. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి రేటు రూ.2,11,000గా ఉంది. చెన్నై సహా పలు ప్రముఖ నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి. భారత్-అమెరికా డీల్‌పై కొనసాగుతున్న సందిగ్ధత, డాలర్‌తో పోలిస్తే తగ్గుతున్న రూపాయి మారకం విలువ, ఫెడ్ వడ్డీ రేటులో కోత వెరసి పసిడి, వెండి ధరలకు రెక్కలొచ్చేలా చేస్తున్నాయి. పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు మార్కెట్లలో ఎప్పటికప్పుడు మారుతుంటాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# బిజెపి స్వయంకృతం !

**పంచాయితీ ఎన్నికల్లో బిజెపి చతికిల పడింది. వచ్చిన సీట్లను చూసి మురిసిపోతై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. కనీసం మూడో స్థానంలో ఉండాల్సిన సంఖ్యలో కూడా సర్పంచ్ పదవులను గెల్చుకోఏక పోయింది. ఈ క్రమంలో ఇక కాషాయ పార్టీ బలపడడం ఇప్పట్లో అసాధ్యమన్న భావన వస్తోంది. ప్రజలు మందలించినా, ప్రజలు ఛీత్కరించుకుంటున్నా..తెలంగాణ బిజెపిలో మార్పు కానరావడం లేదు. అధికార కాంగ్రెస్‌ను విమర్శించడమే లక్ష్యంగా పార్టీ ప్రస్థానం సాగుతోంది. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా చెప్పకోదగ్గ రీతిలో రాష్ట్రానిక నిధులు విడుదల జరగడం లేదు. పనులు సాగడం లేదు. ఇది గత పుష్కరకాలంగా ఇలాగే సాగుతోంది. ఈ క్రమంలో ప్రజలు బిజెపిని ఎందుకు నమ్ముతారన్నది గమనించడం లేదు. పక్కన ఎపిలో బిజెపి నేతలు కేందరం నుంచి అనేక పనులు రాబట్టుకుంటున్నారు., ప్రాజెక్టులను సాధిస్తున్నారు.**

కానీ తెలంగాణలో కనీసం రోడ్లకు దిక్కులేదు. కంటోన్మెంట్ భూములల బదలాయింపుకు ఇప్పటికీ పేచీలు తప్పడం లేదు. రాష్ట్రం ఏదైనా కోరితే కొర్రీలు తప్ప మరోటి కానరావడం లేదు. ఇద్దరు కేంద్రమంత్రులు, మరో ఏడుగురు ఎంపిలు ఉన్నా లాభం కనిపించడం లేదు. అందుకేనేమో బిజెపి పని తీరుపై ఇటీవల ప్రధాని మోడీ గట్టిగానే హెచ్చరించారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, మరో ఎనిమిది మంది ఎంపీలు పార్టీకి ఉన్నా బలమైన పార్టీగా ఉంటూ.. రాష్ట్రానికి ఎంతో చేయవచ్చు. అలాగే ఓబిసి మోర్చా నేతగా మరో రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ కూడా ఉన్నారు. వీరంతా కాంగ్రెస్‌ను తిట్టిపోయడం తప్ప మరో పని పెట్టుకోలేదు. దీనికితోడు అంతర్గత కుమ్ములాటలు గతంలో ఎప్పుడూ లేనంతగా కనిపిస్తు న్నాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు విమర్శలకే పరిమితం అవుతున్నారు. ప్రజలను అకకున చేర్చుకునే పనులేవీ కనిపించడం లేదు. దాదాపు ఐదేళ్ల క్రితం జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠానికి చేరువగా వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని, అప్పుడు ఒకటి రెండు సీట్లకు పరిమితం చేసి ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ అవతరించింది. ఆ తర్వాత బండి సంజయ్ నాయకత్వంలో మరింత దూకుడు ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో శాసనసభ ఎన్నికలకు ముందు బండి సంజయ్ నాయకత్వాన్ని మార్చారు. ఎందుకు మార్చారో తెలియదు. కానీ అప్పటి నుంచి పార్టీ దూకుడు తగ్గింది. ఆ ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై పడింది. అధికారంలోకి వస్తామనుకున్న బిజెపిని ప్రజలు పక్కన పెట్టారు. ఇప్పుడ సర్పంచ్



ఎన్నికల్లో కూడా గట్టిగా బుద్ధి చెప్పారు. రెండువిడతల్లో కలిపి స్వతంత్రులకు వచ్చిన స్థానాలు కూడా రాలేదు. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటలేదు. జూబ్లీహిల్స్ ఎన్నికలో డిపాజిట్ కోల్పోయారు. అయినా వారిలో పరివర్తన కానరావడం లేదు. ఆత్మపరిశీలన చేసుఓవడం లేదు. దీనికితోడు బండి, ఈటెల మధ్య అంతర్గత కుమ్ములాటలు రాజుకుంటున్నాయి. పార్టీ రాష్ట్ర నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత కుమ్ములాటలు మరొక కారణంగా పార్టీ అడుగులు ముందుకు పడడం లేదు. రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో వివిధ పార్టీలకు చెందిన బలమైన నాయకులను బీజేపీలో చేర్చుకున్నారు. దీంతో భవిష్యత్తుపై పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో శాసనసభకు ఎన్నికలు రావడం, పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తప్పించడం జరిగింది. దీంతో ఎందుకనో ప్రజలు బిజెపి పట్ల నమ్మకాన్ని కోల్పోయారు. బిఆర్‌ఎస్‌తో కుమ్మక్కయ్యారన్న వార్తలు బలంగా ప్రసారం కావడంతో బిజెపికి ఎదురుదెబ్బలు తప్పడం లేదు. రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బిజెపి స్వయంకృతాపరాధం తప్ప మరోటి కాదు.. ఆ తర్వాత ఆరు నెలలకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి చెందిన బలమైన నాయకులను బీజేపీ కేంద్ర నాయకత్వం ఎన్నికల బరిలోకి దించింది. దీంతో కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది స్థానాలను పార్టీ గెలుచు కోగలిగింది. ఆ తర్వాత నుంచి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. నివురుగప్పిన నిప్పులా పార్టీలో ఉన్న అంతర్గత కుమ్ములాటలు పార్టీని దెబ్బతీశాయి. గ్రేటర్ హైదరాబాద్ లో పార్టీ మొదటి నుంచీ బలంగా ఉండేది. ఎమ్మెల్యే రాజాసింగ్ లాంటి వారు ఇదే విషయమై నిలదీస్తున్నా కేంద్ర నాయకత్వం పట్టించుకోలేదు. ఆయనను పార్టీలో కొనసాగించేందుకు ఎవ్వరు కూడా ప్రయత్నించలేదు. అందుకే బిజెపి బలం 8 నుంచి ఏడుకు పడిపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్నందున లబ్ది పొందాల్సిన పార్టీ ఆ దిశగా కృషి చేయడంలేదు. మరోవైపు కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని ప్రజలను నమ్మించే దిశగా కూడా పనిచేయడం లేదు. ప్రజా బలం ఉన్న నాయకులు పార్టీలో చేరినప్పటికీ పార్టీలో ఛరిష్మా లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే బీసీ నాయకత్వం అంశం కూడా తెరపైకి వచ్చింది. పార్టీకి బీసీలే నాయకత్వం వహించాలన్న డిమాండ్ అంతర్గతంగా బలపడుతూ వచ్చింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ కూడా బీజేపీ తన పట్టును ప్రదర్శించలేక పోయింది. తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా పార్టీ పరిస్థితి అధ్వానంగా మారింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో కూడా సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పనితీరు పేలవంగా ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల తర్వాత పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రయత్నాలు జరిగిన దాఖలాలు లేవనడానికి సర్పంచ్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. తిరువనంతపురంలో గెలిచిన బిజెపి తెలంగాణలో మాత్రం చతికిల పడింది. ఇందుకు పార్టీ నేతల లోపభూయిష్ట విధానాలే కారణంగా చూడాలి.

## -వాసాలమర్రిలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

**అధికారుల తీరుపై బిఆర్ఎస్ అభ్యర్థి ఫిర్యాదు**

**యాదాద్రి భువనగిరి,**

తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో ఎన్నికల అధికారుల తీరుతో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఓడిపోయారు. వాసాలమర్రిలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఓటు మిస్ అయ్యింది. దీంతో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థికి, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి సమాన ఓట్లు పోలయ్యాయి. దీంతో ఎన్నికల అధికారులు టాస్ వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని విజేతగా ప్రకటించారు. వాసాలమర్రి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 1236 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 14 చెల్లనివి పోగా 3 నోటాకు పడ్డాయి. దీంతో పోటీలో నిలిచిన ఇద్దరు అభ్యర్థులకు చెరో 609 ఓట్లు పోలయ్యాయి. ఇందులో రెండో వార్డులో 119 ఓట్లు పోలయ్యాయి. కానీ కౌంటింగ్ సమయంలో 118 బ్యాలెట్ పేపర్లను మాత్రమే ఎన్నికల అధికారులు చూపించారు. దీంతో ఆ ఓటు గురించి అడగ్గా ఎన్నికల అధికారులు పట్టించుకోలేదు. ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు వచ్చాయని చెబుతూ.. టాస్ వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని విజేతగా నిర్ణయించారు. అయితే మరుసటి రోజు కౌంటింగ్ జరిగిన రూమ్ దగ్గరకు వెళ్లి చూడగా.. గది కిటికీ బయట మిస్సైన ఓటు లభించింది. అందులో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థికి ఓటు నమోదు కావడం గమనార్హం. దీంతో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉషారాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోవాలని.. లభించిన ఓటు, అన్ని ఆధారాలతో జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదుచేశారు.

## -కామారెడ్డి జిల్లాలో దారుణం

**గెలిచిన సర్పంచ్ తమ్ముడి దాష్టీకం**

**ఓడిన సర్పంచ అభ్యర్థి తదితరులపై ట్రాక్టర్‌తో దాడి**

**దాడిలో పలువురికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు**

**కామారెడ్డి**

తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. అప్పుడే కక్షలు కార్పణ్యాలు బయటపడుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమాతో బరిలోకి దిగిన అనేక మంది ఆశలు అడియాశలుగా మిగిలిపోయాయి. సర్పంచ్ ఎన్నికల కోసం భారీగా డబ్బులు వెచ్చించి ప్రచారాలు నిర్వహించారు. ఓటర్లను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. ఇంత చేసినా కూడా కొంతమందిని మాత్రమే సర్పంచ్ పీఠం వరించింది. మరికొందరు గెలుస్తామని ధీమాగా ఉన్నవారు సైతం ఓటమి చెందారు. ఇదిలా ఉండగా కొన్ని ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు కక్షలకు దారి తీశాయి. గెలిచిన అభ్యర్థులపై ఓడిన అభ్యర్థులు దాడులకు పాల్పడిన ఘటనలు చోటు చేసుకున్నాయి. అయితే కామారెడ్డిలో మాత్రం అంతా రివర్స్ అయ్యింది. గెలిచిన అభ్యర్థికి చెందిన బంధువులు.. ఓడిపోయిన అభ్యర్థిపై కక్ష తీర్చుకునే ప్రయత్నం చేయడం సంచలనంగా మారింది. జిల్లాలోని సోమార్‌పేటలో ఎన్నికల కక్షలు భగ్గుమన్నాయి. ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి బాలరాజును గెలిచిన సర్పంచ్ తమ్ముడు ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఐదుగురుకు గాయపడ్డారు. వారిలో ముగ్గరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గెలిచిన అభ్యర్థి పాపయ్య తమ్ముడు చిరంజీవికి, ప్రత్యర్థి బాలరాజు వర్గంతో గొడవ జరిగింది. చిన్న గొడవ కాస్తా చిలికి చిలికి గాలివానగా మారింది. ఆవేశంతో ఊగిపోయిన గెలిచిన అభ్యర్థి తమ్ముడు.. బాలరాజును ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఓడిన అభ్యర్థి బాలరాజుతో పాటు గంజి భారతి, బాలమణి, స్వరూప, పద్మ సత్యవ్వలకు గాయాలయ్యాయి. వెంటనే వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్టీల్ ఫ్యాక్టరీలో పేలుడు : ఒకరు మృతి

**మెదక్,**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం చెట్లగౌరారంలోని ఎంఎస్ స్టీల్ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా.. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మేడ్చల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనాస్థలికి వెళ్లేందుకు ప్రయత్నించిన కార్మికులు, గ్రామస్థులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. మృతుడికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## ఎన్నికల అధికారిపై గ్రామస్థుల ఆగ్రహం

**గదిలో బంధించడంతో పోలీసుల జోక్యం**

**సూర్యాపేట**

పస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల హడవుడి నడుస్తుంది. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం.. సీతారామపురం గ్రామంలో ఎన్నికల అధికారి నాగరాజును గ్రామస్థులు ఓ గదిలో బంధించారు. ఎన్నికల అధికారి ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని.. ఉపసర్పంచ్ పదవిని ముందుగానే ప్రకటించారని గ్రామస్థులు ఆరోపిస్తునున్నారు. నాగరాజు వ్యవహారంపై గ్రాస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ని గదిలో బంధించారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ ఘటనపై అధికారులు, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయమై ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు సంబరాలు చేసుకుంటే.. ఓడిన అభ్యర్థులు కొన్నిచోట్ల ఆందోళన చేస్తున్నారు. తమ వద్ద డబ్బు తీసుకొని వేరే వాళ్లను గెలిపించారని ఆరోపిస్తూ.. తిరిగి డబ్బు చెల్లించాల్సిందిగా ఓటర్లను ఒత్తిడి చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. గెలిచిన అభ్యర్థులపై ఓడిన అభ్యర్థులు దాడులకు పాల్పడుతున్నారు. వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు.

## రోడ్డు దాటుతుండగా కారు ఢీ వైద్య విద్యార్థిని దుర్మణం

**హైదరాబాద్,**

నగరంలోని హయత్‌నగర్ పీఎస్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం ఘటనలో ఎంబీబీఎస్ విద్యార్థిని ఐశ్వర్య మృతిచెందారు. ఆర్టీసీ కాలనీ వద్ద తన తండ్రి పాండుతో కలిసి రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన కారు వారిని ఢీకొట్టింది. తీవ్రగాయాలపాలైన ఐశ్వర్య, పాండును ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఐశ్వర్య మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం పాండును వేరే ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఐశ్వర్య మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

## వేధింపులపై కమిటీతో విచారణ

**మహిళా వర్సిటీ ప్రిన్సిపల్ వెల్లడి**

**హైదరాబాద్,**

కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో లైంగిక వేధింపుల వ్యవహారం కలకలం రేపింది. అయితే ఈ ఆరోపణలపై వర్సిటీ ప్రిన్సిపాల్ లోక పావని స్పందించారు.మెస్ ఇంచార్జ్ వినోద్ తప్పు చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసులతో పాటు యూనివర్సిటీ నుంచి ప్రత్యేక కమిటీని వేసి విచారిస్తున్నామన్నారు. విద్యార్థులపై వేధింపులు జరిగాయని స్థానిక పోలీసులు ఇప్పటికే సమాచారం అందించారని.. వేధింపులపై హాస్టల్ వార్డెన్‌కు, ప్రిన్సిపాల్‌కు విద్యార్థులు గతంలో ఎలాంటి ఫిర్యాదులు చేయలేదని తెలిపారు. మెస్ ఇంచార్జ్ వినోద్‌పై గతంలో ఎలాంటి ఆరోపణలు లేవని అన్నారు. లైంగిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యార్థులు ఎవరో తెలియదని చెప్పారు. ఫిర్యాదు చేసిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోని టార్గెట్ చెయ్యమని స్పష్టం చేశారు. విద్యార్థులకు సమస్యలుంటే మొదటగా తమకు చెప్పాలని కోరారు. విద్యార్థులు అభద్రతా భావానికి గురి కావద్దని సూచించారు. యూనివర్సిటీ, హాస్టల్ మెస్‌లో విద్యార్థుల వసతులకు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. హాస్టల్‌లో తక్కువ స్థలంలో ఎక్కువ మంది విద్యార్థులు వసతి ఉంటున్నారని తెలిపారు. సీసీ కెమెరాలు కొరత వేధిస్తోందని చెప్పారు. ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా వర్సిటీ ప్రిన్సిపాల్ లోక పావని కోరారు.

## తిరుమలలో పటిష్టంగా వైకుంఠద్వార దర్శనాలు

**ఏర్పాట్లను పరిశీలించిన ఛైర్మన్ నాయుడు**

**తిరుమల,**

తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు చేశామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని చెప్పారు. తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి మూడు రోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకెన్లు కేటాయించాం. మిగతా ఏడు రోజులు సామాన్య భక్తులకు టోకెన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాం అని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో పీఏసీలను అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతాం అన్నారు. ఇటీవల రూ.9కోట్లు విరాళంగా ఆయన అందించారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో స్వయంగా దివ్య వృక్షాలను పెంచాలని భావిస్తోంది. పలమనేరులో తితిదే గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించాం. మంగళవారం తితిదే పాలకమండలి సమావేశం జరుగుతుంది. 50 అజెండా అంశాలపై చర్చిస్తాం. దివ్య వృక్షాల ప్రాజెక్టుపై పాలక మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తాం అని బీఆర్ నాయుడు తెలిపారు.ఇదిలావుంటే బోర్డు సభ్యులు శాంతారం, నరేష్ కుమార్‌లతో కలిసి తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-2 ను పరిశీలించారు. ఈ సందర్భంగా లాకర్ల జారీ కేంద్రం, కళ్యాణకట్ట, అన్నప్రసాద విభాగాలను పరిశీలించి భక్తులతో మాట్లాడారు. గత వైకుంఠ ఏకాదశి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. అందుబాటులో ఉన్న సౌకర్యాలపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని, అయితే సాధారణ భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ వేణుగోపాల్, డిప్యూటీ ఈవో (రిసెప్షన్) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తరహాలో అన్ని ఆలయాల్లో యూపిఐ పేమెంట్లు

**టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులకు ఆదేశం**

**తిరుమల,**

దేశవ్యాప్తంగా ఉన్న 60 టీటీడీ ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపీఐ పేమెంట్లు చేసేందుకు వీలుగా కియోస్క్ మిషన్లు, క్యూఆర్ కోడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల ఆయన కార్యాలయంలో సోమవారం ఉదయం సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో టీటీడీ నిర్మించదలచిన ఐదువేల ఆలయాలకు గాను అవసరమైన రెండు, మూడు డిజైన్లు సిద్ధం చేయాలని సీఈని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. తిరుపతిలోని వినాయక నగర్ వద్ద ఉన్న టీటీడీ స్టాఫ్ క్వార్టర్స్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీర్ ను ఆదేశించారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. అప్పలాయగుంట ఆలయం వద్ద భక్తులకు సమాచారం తెలిసేలా సమాచార సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీవారి ఆలయం లో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముంబైలోని బాంద్రా ఆలయంలో జేఈవో, చీఫ్ ఇంజనీర్,సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికాలయాలకు నియమించిన ప్రత్యేక అధికారులు ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధిత అధికారుల తో సమన్వయం చేసుకుని సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. తిరుమల తరహాలో తిరుచానూరు, తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కూడా టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తుల నుండి అభిప్రాయ సేకరణ చేయాలని చెప్పారు. కర్ణాటకలోని బెలగావి లో ఆలయం నిర్మాణం, బీహార్ లోని పాట్నాలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై ఆయా అధికారులతో సంప్రదించి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ధార్మిక ప్రచురణలకు సంబంధించి ఇదివరకే ముద్రించిన పుస్తకాల పంపిణీ విషయంలో తగు సూచనలు చేసేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా టీటీడీ ప్రచురణల్లో బాగా డిమాండ్ ఉన్న పుస్తకాలను పాఠకుల అభిరుచి మేరకు పునర్ ముద్రణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన జేఈవోకు సూచించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీ/ఎస్వో మురళీకృష్ణ, ఎఫ్ఏ/సీఏఓ బాలాజీ, సీఈ సత్యనారాయణ, డిప్యూటీ సీఎఫ్ ఫణి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆలయంలో దర్శన వేళల్లో మార్పులు

**విశ్రాంతి వేళ ప్రత్యేక పూజలపై సుప్రీం ఆగ్రహం**

**న్యూఢిల్లీ**

ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లోని ఓ ఆలయంలో దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది బృందావన్‌లో గల బాంకే బిహారీజీ ఆలయం లో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. దేవుని విశ్రాంతి వేళల్లో ప్రత్యేక పూజలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నత స్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకే బిహారీజీ ఆలయంలో దర్శన వేళల్లోనే కాకుండా.. పలు మతపరమైన పూజా విధానాల్లోను మార్పులు చేస్తున్నట్లు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని.. కానీ ఆ సమయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దేవతలకు విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలు చేయాల్సిన అవసరమేంటని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఆచారం ప్రకారం వస్తున్న పవిత్రమైన ఆలయ నియమాలను, సమయాలను పాటించాలని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వహణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు కమిటీని ఆదేశించింది. ఈ కేసు విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది.ఆలయ నిర్వహణ కమిటీ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.


## మెడికల్ కాలేజీలపై దొంగనాటకాలు

**అనకాపల్లి,**

పేద వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మించాలని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దీన్ని అడ్డుకునేందుకు వైకాపా అధ్యక్షుడు జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. అనకాపల్లిలోని తెదేపా పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో మంత్రి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య కళాశాలల అంశంపై జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించేందుకు రమ్మంటే రాని ఆయన.. ఇప్పుడు కోటి సంతకాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలు చేపట్టారని.. అక్కడ మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగించిన జగన్..

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## ఫామ్‌లో ఉన్న వారిని విస్మరించడం పై బీసీసీఐ సీరియస్

ప్రస్తుతం భారత టీ20 జట్టు ఎంపికలో నిలకడ లేదనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ముఖ్యంగా భారత జట్టు హెడ్ కోచ్‌గా ఉన్న గౌతమ్ గంభీర్ టాలెంటెడ్, ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లను పట్టించుకోకుండా తనకు నచ్చిన ఆటగాళ్లకు మాత్రమే ప్లేయింగ్ 11 లో ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ అంశంపై బీసీసీఐ అధికారులు కూడా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం. గంభీర్ ఎంపికలో అత్యంత వివాదాస్పదంగా మారిన అంశం%&#% సంజు సామ్సన్ లాంటి టాలెంట్ పక్కన పెట్టడం. సంజూ సామ్సన్ 2024 లో వరుసగా 3 సెంచరీలు సాధించి మంచి ఫామ్‌లో ఉన్నప్పటికీ, అతనికి నిరంతరం అన్యాయం జరుగుతోందని విమర్శకులు అంటున్నారు. దీనికి విరుద్ధంగా గత 21 టీ20 ఇన్నింగ్స్‌లలో కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయని శుభ్‌మన్ గిల్‌కు మాత్రం నిరంతరం ఓపెనర్‌గా అవకాశాలు ఇస్తున్నారు. దీని వెనుక%&#% 2026 టీ20 వరల్డ్ కప్ తర్వాత భారత జట్టుకు మూడు ఫార్మాట్‌లకు ఒకే కెప్టెన్‌ను నియమించాలనే బీసీసీఐ ఆలోచన ఉండవచ్చని సమాచారం. బ్యాట్స్‌మెన్ల ఎంపిక మాత్రమే కాక, బౌలర్ల ఎంపికపైనా విమర్శలు వస్తున్నాయి. యువ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను ఆస్ట్రేలియా సిరీస్, ఆసియా కప్ వంటి ముఖ్యమైన మ్యాచ్‌లలో పక్కన పెట్టి, అతని స్థానంలో హర్షిత్ రాణాకు నిరంతరం అవకాశాలు ఇచ్చారు. హర్షిత్ రాణా నిలకడగా ఎక్కువ పరుగులు ఇచ్చినా, అర్ష్‌దీప్‌ను కేవలం బ్యాకప్ బౌలర్‌గా మాత్రమే ఉపయోగించడంపై బీసీసీఐ అధికారులు గంభీర్‌ను సూటిగా ప్రశ్నించారు. ఫామ్‌లో ఉన్న అర్ష్‌దీప్‌ను పక్కన పెట్టడం చాలా చెత్త సెలక్షన్ అని ఒక బీసీసీఐ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుదీర్ఘ విరామం తర్వాత సౌతాఫ్రికా సిరీస్‌లో అర్ష్‌దీప్‌ను ఆడిస్తున్నా, అతను పవర్‌ప్లేలో బాగా వేసినా, ఆ తర్వాత ఇబ్బంది పడుతున్నాడు. ఫామ్‌లో ఉన్నప్పుడు అతనికి ఇచ్చిన విరామమే ఈ సమస్యకు కారణమని భావిస్తున్నారు. ఈ కారణాలన్నీ దృష్టిలో ఉంచుకుని, ఒకవేళ టీమిండియా సౌతాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్‌ను కోల్పోతే, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై బీసీసీఐ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.




### బౌలింగ్ ఎంచుకోవడం భారత్

## వ్యూహాత్మక తప్పిదం

### దక్షిణాఫ్రికా బ్యాటర్ క్వింటన్ డికాక్

భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలైంది. భారత జట్టు టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. దక్షిణాఫ్రికా మొదట బ్యాటింగ్ చేసి 213 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేజింగ్‌లో భారత జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయి 51 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్ క్వింటన్ డికాక్ (90 పరుగులు) విధ్వంసక ఇన్నింగ్స్ ఆడి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్నాడు. మ్యాచ్ అనంతరం డికాక్ మాట్లాడుతూ.. భారత్ ఎక్కడ పొరపాటు చేసిందో, పిచ్ పరిస్థితులు ఎలా మారాయో వివరించాడు.తమ విజయం తర్వాత డికాక్ మాట్లాడుతూ.. రెండు ఇన్నింగ్స్‌లలో పిచ్ పరిస్థితి మారిపోవడం ప్రధాన వ్యత్యాసమని చెప్పాడు. "భారత జట్టు బ్యాటింగ్‌కు దిగినప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పిచ్‌పై వేగం పెరిగింది. బంతి కూడా వేగంగా కదలడం (%వీశీజవ%) మొదలుపెట్టింది. మేము బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, బంతి నెమ్మదిగా ఉంది. తక్కువగా కదులుతోంది. ఈ రెండింటి మధ్య తేడా చాలా ఉంది." అని క్వింటన్ డికాక్ అన్నాడు. భారత కెప్టెన్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం వ్యూహాత్మక తప్పిదం అని డికాక్ చెప్పకనే చెప్పాడు.మహారాజా యాదవిందర్ సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో రాత్రిపూట రన్ ఛేజ్ చేయడం చాలా కష్టం. ఐపీఎల్ 2025లో ఇక్కడ జరిగిన 5 రాత్రి మ్యాచ్‌లలో, ఒక్కసారి మాత్రమే ఛేజింగ్ చేసిన జట్టు గెలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ ఫాస్ట్ బౌలర్లకు సహకరిస్తుంది.



## అండర్ 19 ఆసియా కప్ 2025లో భారత్ శుభారంభం

అండర్ 19 ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసింది. దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆతిథ్య యూఏఈ జట్టును 234 పరుగుల భారీ తేడాతో చిత్తుచేసింది. ఈ విజయంలో వైభవ్ సూర్యవంశీ మెరుపు ఇన్నింగ్స్‌తో రెచ్చిపోయి ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వైభవ్ సూర్యవంశీ కేవలం 95 బంతుల్లో 171 పరుగులు సాధించగా.. భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఈ 400 ప్లస్ స్కోరు అండర్-19 వన్డేల్లో భారత్‌కు అత్యధికం కాగా.. అండర్-19 ఆసియా కప్ చరిత్రలోనే అత్యధిక స్కోరుగా నిలిచింది.బీహార్లోని సమస్తిపూర్‌కు చెందిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ, యూఏఈ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తన అద్భుతమైన ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్సర్లు, 9 ఫోర్లు బాదాడు. అండర్-19 స్థాయిలో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ 30 బంతుల్లో అర్థ సెంచరీ, కేవలం 56 బంతుల్లో సెంచరీ పూర్తి చేయడం విశేషం. 9 ఫోర్లు, 14 సిక్సర్లతో కూడిన అతని 171 పరుగుల ఇన్నింగ్స్, యూత్ వన్డేల్లో భారత్ తరఫున రెండో అత్యధిక స్కోరుగా నిలిచింది. 2002లో అంబటి రాయుడు ఇంగ్లాండ్‌పై చేసిన అజేయ 177 పరుగులు అగ్రస్థానంలో ఉంది.వైభవ్ ఆరోన్ జార్జ్ (69)తో కలిసి 212 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. సూర్యవంశీతో పాటు విహాన్ మల్హోత్రా (69), ఆరోన్ జార్జ్ (69) అర్ధ సెంచరీలతో రాణించారు.




### ముస్తాక్ అలీ ట్రోఫీలో

## అదరగొట్టిన నితీష్ కుమార్ రెడ్డి

కుర్రాడు నితీష్ కుమార్ రెడ్డి సంచలనం సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సూపర్ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి దుమ్మురేపాడు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వర్సెస్ మధ్యప్రదేశ్ మధ్య జరిగిన పోరులో కీలకమైన హ్యాట్రిక్ సాధించి ఆంధ్ర జట్టును గెలుపు దిశగా నడిపించాడు. ఆంధ్ర జట్టు కేవలం 112 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించినప్పటికీ.. నితీశ్ కుమార్ రెడ్డి హ్యాట్రిక్ ప్రదర్శనతో మధ్యప్రదేశ్‌ను ఛేజింగ్‌లో ఆదిలోనే దెబ్బతీశాడు.ఆంధ్ర తరఫున ఆడుతున్న నితీశ్ కుమార్ రెడ్డి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు పడగొట్టి తన తొలి టీ20 హ్యాట్రిక్‌ను నమోదు చేసుకున్నాడు.

నితీశ్ కుమార్ రెడ్డి ఈ మ్యాచ్‌లో బౌలింగ్‌కు వచ్చి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో చివరి మూడు బంతులకు వరుసగా వికెట్లు తీసి ఈ ఘనత సాధించాడు. హర్ష్ గావ్లీని ఔవుట్ చేసి వికెట్ల వేట ప్రారంభించాడు. తరువాత బంతికి హర్‌ప్రీత్ సింగ్ భాటియాను కీపర్ క్యాచ్ ద్వారా వెనక్కి పంపాడు. చివరి బంతికి, ఐపీఎల్‌లో ఆర్సీబీ కెప్టెన్‌గా ఉన్న రజత్ పాటిదార్‌ను క్లీన్ బౌల్డ్ చేసి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. నితీశ్ రెడ్డి ఈ ట్రిపుల్ స్ట్రైక్‌తో మధ్యప్రదేశ్ స్కోరు 14/3గా మారింది.నితీశ్ కుమార్ రెడ్డి బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో కూడా రాణించాడు. 112 పరుగుల స్వల్ప స్కోరు వద్ద ఆంధ్ర జట్టు ఆలౌట్ అయినప్పటికీ, నితీశ్ ఆ జట్టులో రెండో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. నితీశ్ 27 బంతుల్లో 25 పరుగులు చేసి, ఆంధ్ర జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించడానికి దోహదపడ్డాడు. కాగా నితీశ్ ఈ హ్యాట్రిక్‌కు ముందు, తన టీ20 కెరీర్‌లో 37 మ్యాచ్‌లలో కేవలం 8 వికెట్లు మాత్రమే తీశాడు. 2/17 ఉత్తమ ప్రదర్శనగా ఉంది. ఈ హ్యాట్రిక్‌తో నితీశ్ తన బౌలింగ్ పరాక్రమాన్ని నిరూపించుకున్నాడు.

# సిడ్నీ దాడి ఉగ్రవాది సాజిత్‌కు భారత పాస్‌పోర్టు

## అతను హైదరాబాద్ వాసిగా పేర్కొన్న పోలీసులు

## స్టూడెంట్ వీసాపై వెళ్లి ఆస్ట్రేలియాలోనే నివాసం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బోండీ బీచ్‌లో కాల్పులు జరిపిన నిందితుల్లో ఒకడైన సాజిద్ అక్రమ్ (50) వద్ద భారత పాస్‌పోర్ట్ ఉన్నట్లు ఆస్ట్రేలియా అధికారులు గుర్తించారు. అతడు హైదరాబాద్ నుంచి పాస్‌పోర్టు పొందినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ డీజీపీ కార్యాలయం దీనిపై ప్రకటన విడుదల చేసింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వ్యక్తి అని వెల్లడించింది. ఇక్కడే బీకామ్ చదివిన సాజిద్ 27 ఏళ్ల క్రితం 1998లో విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియా వెళ్లాడు. యూరోపియన్ యువతి వెనెరా గ్రోసోను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు నవీద్ అక్రమ్, కుమార్తె. వీరిద్దరూ ఆస్ట్రేలియా పౌరులే. సాజిద్ అక్రమ్ ఇప్పటికీ భారత పాస్‌పోర్టునే వినియోగిస్తున్నాడు. అయితే, హైదరాబాద్‌లో అతడికి అతి తక్కువ సంబంధాలు ఉన్నాయని, ఆస్ట్రేలియాకు వలస వెళ్లాక సాజిద్ ఆరుసార్లు భారత్‌కు వచ్చాడని తెలిపింది. కుటుంబ, ఆస్తులకు సంబంధించిన వ్యవహారాల కోసమే ఇక్కడకు వచ్చాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు అతడికి ఎలాంటి నేర చరిత్ర లేదు. ఉగ్రవాదులతో సాజిద్‌కు సంబంధాలపై తమకేమీ తెలియదని హైదరాబాద్‌లోని కుటుంబసభ్యులు తెలిపారని తెలంగాణ డీజీపీ కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడించింది. సిడ్నీలోని బోండీ బీచ్‌లోఆదివారం యూదులు 'హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఈ ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు 24 ఏళ్ల నవీద్ అక్రమ్.. విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సాజిద్ హతమవ్వగా.. నవీద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐసిస్)తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు.ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండి బీచ్‌లో డిసెంబర్ 14న జరిగిన ఉగ్రదాడిలో 15 మంది మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. యూదుల హనుక్కా వేడుకలను లక్ష్యంగా చేసుకుని తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24) కాల్పులు జరిపారు. దాడికి ముందు నవంబర్‌లో తండ్రీకొడుకులు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి వచ్చారు. అక్కడ ఐఎస్ఐఎస్–సంబంధిత ప్రాంతాల్లో శిక్షణ తీసుకున్నారనే అనుమానాలు ఉన్నాయి. వారి వాహనంలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్‌లు, హోమ్‌మేడ్ ఐఎస్ఐఎస్ జెండాలు లభ్యమయ్యాయి. దాడి ఐఎస్ఐఎస్ భావజాలం ప్రేరేపితమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. ఈ ఘటనపై భారత నిఘా సంస్థలు సాజిద్ కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తున్నాయి. విషయం తెలిసిన హైదరాబాద్‌లోని అతడి బంధువులు షాక్‌కు గురయ్యారు. దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, తండ్రి చనిపోయిన సమయంలో భారతదేశానికి సాజిద్ రాలేదని పోలీసులు చెప్తున్నారు.సాజిద్ అక్రమ్ ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు కలిగి ఉన్నట్లు కుటుంబ సభ్యులకు తెలియదని పోలీసులు అంటున్నారు. సాజిద్ అక్రమ్, అతని కుమారుడు నవీద్ ఉగ్రవాదం వైపు వెళ్ళడానికి స్థానిక ప్రభావం లేదని గుర్తించారు. 1998 సమయంలో సాజిద్ అక్రమ్ పై భారతదేశంలో ఎటువంటి కేసులు లేవని పోలీసులు అంటున్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



అక్షరకలం నల్గొండ



## -డీఐజి ఎల్.ఎస్ చౌహన్

## -గ్రామపంచాయతీ ఎన్నికల్లో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

## -సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి ఆదేశం

గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట భద్రత కల్పించాలని జోన్ 4 డీఐజి ఎల్.ఎస్. చౌహన్ అన్నారు. మంగళవారం మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు దేవరకొండలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అధికారులు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో తీసుకుంటున్న చర్యలు, తీసుకోవాల్సిన బాధ్యతలపై అవగాహన కల్పించారు. జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు పోలీస్ బందోబస్తు, నిరంతర గస్తీ, పర్యవేక్షణ, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డీఐజి ఆదేశించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా ప్రజలతో సమన్వయం పెంచుతూ ఓటర్లకు పూర్తి భద్రతా భరోసా కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రజలు భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

## 20న మహాసభల విజయవంతానికి యూనియన్ నేతల పిలుపు




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మూడో మహాసభల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు కలెక్టర్ ను మహాసభలకు ఆహ్వానించారు. కలెక్టర్ సుముఖత వ్యక్తం చేశారు. ఈనెల 20న ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించే ఖమ్మం జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా యూనియన్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అడ్ హక్ కమిటీ సభ్యులు సయ్యద్ ఖదీర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 9 గంటలకు మహాసభలు ప్రారంభమవుతాయని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నికరంగా పోరాడేది టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ ఉపాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు దువ్వ సాగర్, కూరాకుల గోపి, ఆవుల శ్రీనివాస్, కొత్త యాకేష్, మానుకొండ రవి కిరణ్, పత్తి శ్రీను మధుశ్రీ, గణేష్, అర్షద్ ఉన్నారు.

# కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసుల మీద చర్యలు తీసుకోవాలని డీజీపీకి వినతి

## పూర్తి ఆధారాలతో మెమోరాండం అందజేసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ.

**హైదరాబాద్: డిసెంబర్ 16, ( అక్షర కలం న్యూస్):**

కోదాడలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన చెందిన కర్ల రాజేష్ ను ఏ పిర్యాదు లేకుండానే చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకొని తీవ్ర చిత్రహింసలు పెట్టి అతని చావుకు కారకులైన చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సీఐ అలాగే ఇతర పోలీసు సిబ్బంది మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ ) వ్యవస్థాపక అధ్యక్షులు, ' పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి ని కలిశారు. ఈ మేరకు మృతుడి తల్లి కర్ల లలితమ్మతో కలిసి కర్ల రాజేష్ మృతికి సంబంధించిన సంపూర్ణ ఆధారాలు,సాక్ష్యాలు, సంబంధిత పత్రాలతో కూడిన మెమోరాండంను అందజేశారు.ఈ సందర్భంగా సంఘటనకు సంబంధించిన వాస్తవాలు, బాధిత కుటుంబం ఎదుర్కొన్న అన్యాయాన్ని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. కేసును నిష్పక్షపాతంగా, వేగవంతంగా విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.డీజీపి గారిని కలిసిన అనంతరం మంద కృష్ణ మాదిగ గారు మీడియాతో మాట్లాడుతూ " దేశంలోనే అత్యంత అరుదైన కస్టడీ డెత్ కర్ల రాజేష్ ది కావడం గమనార్హం అన్నారు. ఇప్పటివరకు జరిగిన లాకప్ డెత్ లన్ని బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన తర్వాత లేదా ఎఫ్ఐఆర్ నమోదైన తర్వాత నిందితులను అదుపులో తీసుకొని పోలీసులు విచారిస్తున్న సందర్భంలో జరిగిన హింసల వల్ల జరిగాయని అన్నారు .కానీ ఏ ఫిర్యాదు లేకుండా , ఏ కారణం లేకుండా ఏ ఎఫ్ఐఆర్ లేకుండానే చట్ట విరుద్ధంగా తమ కస్టడీలోకి తీసుకొని తీవ్రంగా చిత్రహింసలు పెట్టి అమాయకుడి మృతికి పోలీసులు కారకులైన సంఘటన మాత్రం కేవలం కర్ల రాజేశ్ ది మాత్రమే అన్నారు.నవంబర్ 4 నుండి నవంబర్ 9 వరకు కర్ల రాజేష్ ను పోలీసులు చట్టవిరుద్ధంగా కస్టడీలో ఉంచుకున్నారని అన్నారు.చట్టవిరుద్ధమైన కస్టడీ, చట్ట విరుద్ధమైన చిత్రహింసలు రాజేష్ మరణానికి ప్రధాన కారణం అని అన్నారు.ఒకవేళ పోలీసులు చెబుతున్నట్లుగా సిఎమ్ఆర్ఎఫ్ డబ్బుల విషయంలో రాజేష్ ను నవంబర్ 9వ తేదినే అరెస్టు చేస్తే నవంబర్ 4 వ తేదీన రాజేష్ ను తన ఇంటికి వచ్చి తీసుకెళ్లిన కానిస్టేబుల్ రామారావు , హోంగార్డు నరసింహారావు ఎవరు అని ప్రశ్నించారు.నవంబర్ 5 వ తేదీన అరవింద్ అనే కానిస్టేబుల్ రాజేష్ తన బైక్ పైన ఎక్కించుకొని ఆయన పనిచేస్తున్న పెట్రోల్ బంక్ వద్దకు తీసుకెళ్లింది నిజం కాదా అని ప్రశ్నించారు.5 రోజులపాటు కోదాడ రూరల్ మరియు చిలుకూరుపోలీస్ స్టేషన్ వద్దకు రాజేష్ తల్లి భోజనం తీసుకొచ్చింది నిజం కాదా?ఆ భోజనాన్ని పోలీసులు లోపలికి తీసుకెళ్లి లాకప్ లో ఉన్న రాజేష్ కి ఇచ్చింది నిజం కాదా?పోలీసుల కస్టడీలో రాజేష్ లేకపోతే ఆ భోజనం ఎవరికి పెట్టారు ? తన తల్లి రాజేష్ ను చూపించమంటే పోలీసులు నిరాకరించింది నిజం కాదా అని ప్రశ్నించారు ?నవంబర్ 8 వ తేదీన బంధువులు ఒత్తిడి చేస్తే రాజేష్ తల్లిని లోపలికి తీసుకెళ్లి లాకప్ లో ఉన్న రాజేష్ ను చూపించిది నిజం కాదా? అని ప్రశ్నించారు.ఇలా చెప్పుకుంటూ పోతే రాజేష్ ను ఏ ఫిర్యాదు లేకుండా చట్టవిరుద్ధంగా పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారని చెప్పడానికి అనేక ఆధారాలు ఉన్నాయని అన్నారు.రాజేష్ ను తీవ్రమైన చిత్ర హింసలు పెట్టారని చెప్పడానికి అనేక ఆధారాలు ఉన్నాయని అన్నారు.రాజేష్ తీవ్రమైన ఎదుర్కొని కోర్టులో నడవలేని స్థితిలో ఉన్నప్పుడు పోలీసులు హైకార్డ్ అనే ఇంజక్షన్ తెప్పించి సహ నిందితుడైన శేఖర్ ద్వారా రాజేష్ నరానికి ఇంజక్షన్ వేయించింది నిజం కాదా అన్నారు. పోలీసులు డాక్టర్ల సూచన లేకుండా రాజేష్ కు చట్ట విరుద్ధంగా ఇంజక్షన్ తెప్పి వేయించి కోర్టుకు హాజరు పరిచారని అన్నారు .అందుకు సంబంధించిన సిరంజ్ , ఇంజక్షన్ బాటిల్ మరియు మిగితా ఆధారాలను ఇప్పటికే సేకరించినట్లు తెలిపారు .కర్ల రాజేష్ మృతి సంఘటనలో కోదాడ రూరల్ , చిలుకూరు పోలీసు స్టేషన్లు మరియు కోర్టు ప్రాంగణం, అలాగే వివిధ ప్రాంతాల సిసి ఫుటేజ్ లను పరిశీలించాలని అలాగే ఫిర్యాదారుడు మరియు నిందితులు మరియు పోలీసుల కాల్ డేటా, లొకేషన్ వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపితే పూర్తి వివరాలు బయటకు వస్తాయని అన్నారు.పోలీసులు కాకమ్మ కథలు చెప్పి తప్పించుకోలేరని అన్నారు. ఇప్పటికే తన కుమారుని చావుకు చిలుకూరు ఎస్సై కోదాడ రూరల్ సిఐ గారు కారణమని కర్ల లలితమ్మ రెండుసార్లు డిఎస్పి కి ఒకసారి సూర్యాపేట ఎస్పీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన కేసులు నమోదు చేయకుండా ఫిర్యాదు చేస్తే ఒక్క నిమిషం గడవకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు కర్ల లలితమ్మ పోలీసుల మీద ఫిర్యాదు చేస్తే నెల రోజులు గడిచిన ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం అత్యంత దారుణమని అన్నారు. రాజేష్ సంఘటనలో ఎస్సై కేవలం రెడ్డి సామాజిక వర్గం కావడం వల్లనే చర్యలు తీసుకోవడం లేదని అదే స్థానంలో ఎస్సీ, ఎస్టీ బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎస్సై ఉండి ఉంటే ఇప్పటికే సస్పెండ్ చేసి అరెస్టు చేసేవారని అన్నారు. లేదా రాజేష్ స్థానంలో కస్టడీ డెత్ కు గురైన వారు రెడ్డి లేదా వెలమష కులాల చెందినవారు అయితే కారకులైన వారికి ఇప్పటికే శిక్షలు పడి ఉండేవి అని అన్నారు. ఈ వివక్షతను ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని కోరారు.తక్షణమే కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం గార్లపై మర్డర్ కేసు అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని , వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిపుణులైన ఫోరెన్సిక్ డాక్టర్ల చేత రాజేశ్ మృతదేహానికి రీ పోస్టుమార్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ప్రధాన ఆధారాలుగా ఉన్న సిసి కెమెరాలు ఫుటేజ్ లు అలాగే కాల్ డేటా మరియు లొకేషన్ వివరాలు వెంటనే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కేసును శాస్త్రీయంగా పరిశీలిస్తే సాక్షిగా ఉండాల్సిన రాజేష్ నిందితుడిగా మారి చివరకి హతుడిగా మిగిలాడని అని అన్నారు . ఇది పోలీసులు చేసిన చారిత్రక తప్పిదమని అన్నారు రాజేష్ సీఎంఆర్ ఫ్ డబ్బుల నేరంలో భాగస్వామి కాదు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కస్టడీలలో హింసకు గురై లాకప్ డెత్ లలో మరణిస్తుంది అత్యధికంగా దళితులే అని అన్నారు.కనుక ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డీజీపీ గారిని కోరారు. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.మందకృష్ణ మాదిగ విజ్ఞప్తిపై డీజీపీ గారు స్పందిస్తూ ఈ సంఘటనపై త్వరలోనే విచారణ చేపడతామని న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవిందు నరేష్ మాదిగ , కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ హైకోర్టు అద్వకేట్ దున్న అంబేద్కర్ అలాగే కర్ల రాజేశ్ తమ్ముడు కర్ల కమల్ తదితరులు పాల్గొన్నారు .




నిర్లక్ష్యం చేశారని అన్నారు. కర్ల రాజేష్ మీద కోదూరు రాజేష్



# ఏళ్ల బయన్న కు ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డు

**చిట్యాల : అక్షర కలం, (డిసెంబర్ 16)**



నల్గొండ జిల్లా చిట్యాల మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఏళ్ల బయన్నకు లంబాడా జీవనశైలి విధానంపై జరిగిన ఫోటోగ్రఫీ వర్క్ షాప్లో లో ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇల్లందు మండలం రాళ్ల బండ గ్రామంలో డిసెంబర్ 13 నుండి 15 వరకు తేదీలలో హుస్సేన్ ఖాన్ (ఏ ఎఫ్ ఐ ఏ పి) ఆధ్వర్యంలో లంబాడ జీవన శైలి, సంస్కృతి సాంప్రదాయాలు , లంబాడ మహిళల జీవితం, వారి శ్రమ, ఆనందం, గ్రామీణ జీవన విధానం గురించి ప్రపంచానికి తెలియజేసే విధంగా ఫోటోగ్రఫీ వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఫోటోగ్రాఫర్లు తాము తీసిన ఛాయాచిత్రాలను ప్రదర్శించారు. ఈ చాయా చిత్రాలలో లంబాడ జీవన విధానం ఉట్టిపడేలా ఉన్న ఏళ్ల బయన్న తీసిన ఛాయా చిత్రాలకు ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యాయి.. ఈ ప్రత్యేకమైన అవార్డును లంబాడి అవార్డు



ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు తుమ్మ శ్రీనివాస్ రెడ్డి ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డును ఏళ్ల బయన్న కు అందించారు. ఈ సందర్భంగా తుమ్మ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లంబాడా జీవన చరిత్ర ప్రపంచానికి తెలియజేసే విషయంలో ఫోటోగ్రఫీ వర్క్ షాప్ ఒక మంచి కార్యక్రమం అని అన్నారు. రాళ్ల బండ గ్రామంలో ఈ జాతీయ స్థాయి వర్క్ షాప్ నిర్వహించడం గర్వకారణమని, గ్రామీణ సంస్కృతి, పరిరక్షణకు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డు అందుకున్న ఏళ్ల బయన్న ను పలువురు అభినందించారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక



## మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్త్

**శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే లక్ష్యం**

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ పరిధిలో మూడవ విడతలో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల లలో మూడవ విడుత 04 మండలాలలో 91 గ్రామపంచాయతీలు 852 పోలింగ్ కేంద్రాలలో, 121 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి 05 మండలాలలో 102 గ్రామ పంచాయతీలు, 868 పోలింగ్ కేంద్రాలలో,128పోలింగ్ లొకేషన్స్ కలవని, మొత్తం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1720 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1167, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు- 563 కలవని వివరించారు.

**మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు**

మూడో విడత పోలింగ్ నేపథ్యంలో డీసీపీ లు%-%02, ఏసీపీ లు%-%07, సీఐ లు %-%32, ఎస్ఐ లు %-%97, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు%-%270, కానిస్టేబుళ్లు %-%520, హోం గార్డులు %-%240, ఆర్మడ్ సిబ్బంది %-%190, క్యూఆర్టీ టీమ్స్%-%54, రూట్ మొబైల్ పార్టీలు %-57, %మిగతా సిబ్బంది సుమారు 200 మంది, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సున్నితమైన (క్రిటికల్), అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఏర్పాటు తోపాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితులను నిరంతరం గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## మొక్కుబడి చెల్లించిన బిఆర్ఎస్, టీబీజీకేఎస్ శ్రేణులు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16:**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఓ రాజశేఖర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని జిల్లాలోని మందమర్రి పట్టణంలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామికి బిఆర్ఎస్ శ్రేణులు మొక్కు బడి చెల్లించారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ పూజారి కృష్ణ కాంత్ ఆచార్య ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మొక్కుబడిగా 51 కొబ్బరి కాయలను స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఓ రాజశేఖర్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో బాగుండాలని, ఆయన జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఆర్కేపీ సిహెచ్పి లో భాయి బాట

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16:**

సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి బోర్డ్ చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో ఏరియాలోని ఆర్కేపీ సిహెచ్పి లో బాయి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కార్మికులను కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అనంతరం సిహెచ్పీ ఎస్ఈ (ఈఅండ్ఎం) ఏ చంద్రమౌళి తో సమస్యలపై చర్చించారు. అనంతరం యూనియన్ సిహెచ్పి పిట్ కార్యదర్శి శనిగారపు రాములు ఆధ్వర్యంలో ఏరియా ఎస్సీ, ఎస్టీ లైజన్ అధికారిగా సిహెచ్పి ఎస్ఈ ఏ చంద్రమౌళి నియమితులైన సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వై సత్యనారాయణ, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, సిహెచ్పి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సిహెచ్ మధుబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోలా మోహన్, నాయకులు కాంపెల్లి తిరుపతి, మంతెన గోపి, ఆర్ తిరుపతి, ఎస్కే ముస్తఫా, గోపతి శ్రీనివాస్, కాంపెల్లి నర్సయ్య, రాపోలు శ్రీనివాస్, పత్తి రాజిరెడ్డి, జాడి లలిత, జహీర్ బేగ్, బత్తుల మల్లేష్, సిహెచ్పి కార్మికులు పాల్గొన్నారు.



# మట్టిపోయి... కంకర మిగిలే...!





## ప్రమాదకర స్థితిలో రంగన్ బావి గ్రామం రహదారి

**అక్షరకలం చందూరు**

చందూరు మండల పరిధిలోని కస్తాల గ్రామం నుండి గుర్రంపోడు మండలం రంగన్ బావి గ్రామంకు వెళ్లే రహదారి కంకర తేలి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. దూరం నుండి చూస్తే రహదారి ఉందో... లేదో... తెలియని పరిస్థితి ఉంది. నిత్యం ఈ మార్గం గుండా ఆటోలు, బైక్ లు, ట్రాక్టర్లు, వాహనదారులు ఒక్కో అడుగు భయంతో ముందుకు సాగాల్సి వస్తోంది. గతంలో ఎప్పుడో పోసిన కంకర మట్టి రోడ్డు కావడం వలన వర్షాలకు మట్టి కొట్టుకొని పోయి కేవలం కంకర మాత్రమే మిగిలింది. ఈ కంకర కారణంగా వాహనాలు జారిపడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళ ఈ రహదారి గుండా ప్రయాణం చెయ్యాలంటే ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని భయంతో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ అక్కడి ప్రజలకు అవసరాల కోసం ఈ రోడ్ తప్ప మరో ప్రత్యామ్నాయ రహదారి లేదు. దీంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే బీ.టీ రోడ్డు వేసి ప్రజల ప్రాణాలకు హాని కలగకుండా రక్షణాత్మక చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి రోజూ ఈ రోడ్డు మార్గం గుండా వందలాది మంది ప్రయాణించే విషయాన్ని అధికారులు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ధ్వజస్తంభాల కోసం దివ్యవృక్షాల వనం

**పలమనేరులో వంద ఎకరాల్లో పెంపకం**

**టీటీడీలోని 31 విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు**

**పద్మావతి చిన్న పిల్లల ఆస్పత్రి నిర్మాణానికి అదనంగా రూ.48 కోట్లు**

**ముంబాయిలోని బాంద్రాలో రూ.14.4 కోట్లతో ఆలయ నిర్మాణం**

**అలిపిరి వద్ద 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్**

**జగిత్యాల జిల్లా కొండగట్టులో వసతిగృహాల నిర్మాణం**

**టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు**





**తిరుమల,**

దేశంలోనీ అన్ని ఆలయాలకు టీటీడీ నుంచి ధ్వజస్థంభాలు ఇవ్వడానికి 100 ఎకరాల్లో ఉద్యానవనం ఏర్పాటు చేయాలని టీటీడీ పాలక మండలి సమావేశంలో నిర్ణయించారు. టిటిడి ఆలయాలకు ధ్వజస్తంభం, రథాలు తయారు చేసేందుకు పలమనేరులో 100 ఎకరాలలో దివ్య వృక్షాలు పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీఆర్ నాయుడు అధ్యక్షతన మంగళవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. సమావేశం అనంతరం పాలకమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను చైర్మన్ బీఆర్ నాయుడు మీడియా సమావేశంలో వివరించారు. పద్మావతి చిన్న పిల్లల ఆస్పత్రి నిర్మాణానికి అదనంగా రూ.48 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. టీటీడీలోని 31 విద్యా సంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ముంబాయిలోని బాంద్రాలో రూ.14.4 కోట్లతో ఆలయ నిర్మాణం చేపడతామని.. అలిపిరి వద్ద 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. టౌన్ షిప్‌లో వసతి సదుపాయంతో పాటు అన్నప్రసాద సముదాయం, ఇతర వసతులు భక్తులకు కల్పిస్తామని అన్నారు. కాటేజ్ డోనార్ స్కీంలో మార్పులకు ఆమోదం తెలిపామన్నారు. పద్మావతి కాలేజీలో అదనంగా 270 సీట్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని.. . టీటీడీలోని నాలుగు కేటగిరిలలోని 60 పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. తిరుపతిలోని పలు రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. శ్రీవారి పోటులో 18 సూపర్‌వైజ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. తిరుమలలోని వీధులకు పేర్లు పెట్టేందుకు కమిటీ నియామకం జరిగిందన్నారు. టీటీడీలోని కాలేజ్‌లలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాల్లోని 62 మంది పరిచారక, అర్చకులు జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అదనంగా ఓ సన్నిధి గొల్ల నియమానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కాలిబాటలో అనుభవమున్న 18 మంది అధికారుల నియామకానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా తలకోనలోని శ్రీ సిద్దేశ్వర స్వామివారి ఆలయ పునః నిర్మాణ పనులలో భాగంగా రెండవ దశలో రూ.14.10 కోట్లు మంజూరుకు నిర్ణయించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ఉన్న 2100 హాస్టల్ సీట్లకు అదనంగా మరో 270 హాస్టల్ సీట్లు పెంచాలని నిర్ణయించారు. టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో నాలుగు కేటగిరిలలో ఖాళీగా ఉన్న 60 పోస్టులకు ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా త్వరలో భర్తీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. తిరుపతిలో టీటీడీ నిర్వహిస్తున్న రోడ్ల నిర్వహణ, మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలోని రహదారులు, ప్రధాన కూడళ్ళ పేర్లను వైష్ణవ పురాణాలు, ఆళ్వార్లు, అన్నమాచార్య సంకీర్తనలలోని శ్రీవారి నామాలు, తదితర పేర్లతో మార్చేందుకు కమిటీ ఏర్పాటు చేశాం. ఈ కమిటీలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డైరెక్టర్ డా. చక్రవర్తి రంగనాథన్, అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డా.మేడసాని మోహన్, పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డా.డి.ప్రభాకర్ కృష్ణమూర్తిలతో కమిటీ ఏర్పాటు చేశాం. శ్రీవారి ఆలయంలో ఒక ప్రధాన సన్నిధి యాదవతో పాటు అదనంగా మరో సన్నిధి యాదవ పోస్టుల ఏర్పాటు, నిబంధనల ప్రకారం భర్తీకి ఆమోదం ఇచ్చారు. తిరుమలలోను, కాలిబాటలో ఉన్న పురాతన ప్రాశస్త్యం గల నిర్మాణాల పరిరక్షణ కొరకు ప్రత్యేకంగా ఒక విభాగం ఏర్పాటు చేసి, అనుభవం గల అధికారుల నియామకానికి ఆమోదం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలులో ఉన్న మధ్యాహ్న భోజన పథకం తరహాలో టీటీడీ ఎస్వీ జూనియర్ కళాశాల, ఎస్పీడబ్ల్యూ జూనియర్ కళాశాలలో డేస్కాలర్‌లకు మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయం. జగిత్యాల జిల్లా కొండగట్టులోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం వసతి సముదాయం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు.


# ఎర్రబోడు గ్రామ పీఠం దక్కేది ఎవరికో..!

. నేడే పోలింగ్... తేలనున్న గ్రామ ప్రజలు తీర్పు

. - ఢీ అంటే ఢీ అంటూ "వజ్జా "ఈసాల "

. ఒకవైపు సిపిఎం పార్టీ మరోవైపు కాంగ్రెస్ పార్టీ

అక్షర కలం/ కారేపల్లి:




ఖమ్మం: కారేపల్లి మండలంలోని ఎర్రబోడు గ్రామంలో నేడే పోలింగ్. ఒకరికి ఒకరు ఢీ అంటే ఢీ అంటూ వాడి వేడిగా ప్రచారాలు ముగిసిన క్రమంలో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు ఎవరికి వారు తన శైలిలో ప్రచారానికి సిద్ధమై నలుగురు కలిస్తే చాలు ఇదే.. చర్చ.. ఎర్రబోడు గ్రామ ప్రజలు బీ ఆర్ ఎస్ బలపరుస్తున్న సీపీఎం సర్పంచి అభ్యర్థిగా వజ్జా లక్ష్మీ , కాంగ్రెస్ పార్టీ నుంచి ఈసాల అలివేలుకు గట్టి పోటీ ఇచ్చేలా ఉన్నట్లు అభిప్రాయ పడుతున్నారు. ఈ క్రమంలో గిరిజనులు కి ఎస్టీ రిజర్వేషన్ కేటాయించిన తరుణంలో తమ తమ అభ్యర్థులుగా ఎంపికైన వజ్జా లక్ష్మీ, ఈసాల అలివేలు తదితర అభ్యర్థులు ఎవరికి వారు గ్రామ ప్రజల వజ్రాయుధమైన ఓటు వేసే ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు కంటిమీద కునుకు లేకుండా ప్రచారాలు చేసి తమ గ్రామ పీఠం లో ప్రజలు ఎవరిని కూర్చోపెడతారో అని ఎదురు చూస్తున్నారు. ఎర్రబోడు గ్రామంలో ఒకవైపు పోరాటాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పోరాడే సీపీఎం ప్రధాన ప్రతిపక్ష బీ ఆర్ ఎస్ బలపరుస్తున్న అభ్యర్థి వజ్జ లక్ష్మీ ఒకవైపు మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి ఈసాల అలివేలు మధ్య పోటా పోటీ ఉండొచ్చని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు .ఏది ఏమైనా ప్రజల నాడిని అంచనా వేయలేం కాబట్టి.. ఫలితాలు వెల్లడించే వరకు వేచి చూడాల్సిందే.. ఓడినా గెలిచినా అది ప్రజలు తీర్పును అందరూ గౌరవించి అంగీకరించి పార్టీలకు , రాజకీయాలకు అతీతంగా గ్రామ భవిష్యత్తు కోసం కలిసికట్టుగా అందరూ ఐక్యంగా ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని మేధావులు, నిపుణులు చెబుతున్నారు.

## జిల్లాలో 3వ విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16:



రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండవ విడతల ఎన్నికలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ క్రమంలో 3వ విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. డిసెంబర్ 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూరు, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను, 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా, 98 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను, 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం, సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి, 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికలలో 52 వేల 810 మంది పురుషులు, 54 వేల 75 మంది మహిళలు, 4 మంది ఇతరులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

## తెలంగాణలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పీఎంజీఎస్ వై ద్వారా 1,023 కి. మీ. రోడ్లు

రహదారుల సమస్యలపై పార్లమెంట్ లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి

నిర్మాణ నాణ్యత పర్యవేక్షణ, నిధుల వివరాలను కోరిన రామసహాయం



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ( పిఎంజీఎస్ వై ), ఆర్సిపిఎల్ డబ్ల్యూఈఏ ఆధ్వర్యంలో 1,023 కి. మీ. రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తెలంగాణలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో రహదారుల అనుసంధానంపై లోక్సభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ..తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా రహదారి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. తెలంగాణలో 146 రహదారి పనులు, 112 వంతెనల నిర్మాణం.. ఆర్సీపీఎల్డబ్ల్యూఈఏ కింద తెలంగాణకు 146 రహదారి పనులు, 112 వంతెనలు మంజూరు చేసినట్లు కేంద్ర సహాయ మంత్రి వెల్లడించారు. మొత్తం 1,023కిలోమీటర్లు కాగా... రూ.681.15 కోట్ల వ్యయంతో ఇప్పటివరకు 39 రహదారి పనులు (478 కి.మీ.), 50 వంతెనల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మిగిలిన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, 2026 మార్చి నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

### నాణ్యత నిధులపై కేంద్ర పర్యవేక్షణ

పిఎంజిఎస్ వై కింద చేపడుతున్న రహదారి పనుల నాణ్యతపై మూడు స్థాయిల పర్యవేక్షణ వ్యవస్థ అమల్లో ఉందని కేంద్రం వివరించింది. ఎన్ఆర్ఐడీఏ సాంకేతిక పరిశీలన, జాతీయ%-%రాష్ట్ర స్థాయి నాణ్యత తనిఖీలు, సీఏజీ ఆడిట్ల ద్వారా నిర్మాణ నాణ్యతను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిధుల సకాల విడుదల కోసం రాష్ట్రాలతో నిరంతర సమీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో ఇలా.. 2016లో ప్రారంభించిన ఆర్సీపీఎల్డబ్ల్యూఈఏ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, బిహార్, ఛత్తీస్గఢ్, జార?ండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని 44 వామపక్ష ప్రభావిత జిల్లాల్లో రహదారి అనుసంధాన పనులు కొనసాగుతున్నాయని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 12,212 కి.మీ. రహదారులు, 701 వంతెనలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇందులో 9,764 కి.మీ. రహదారులు, 528 వంతెనలు పూర్తయ్యాయని, మొత్తం వ్యయం రూ.9,339.74 కోట్లు అని వివరించారు.

## నేడు ఏఐసీసీ పిలుపు మేరకు నల్లగొండలో కాంగ్రెస్ నిరసన

-కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

జాతీయ ఉపాధిహామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్)లో మహాత్మా గాంధీ పేరును కేంద్ర ప్రభుత్వం తొలగింపునకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు బుధవారం నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్లో ఉదయం 10:30 గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నలుమూల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మహాత్మా గాంధీ చిత్రపటాలతో నిరసన వ్యక్తం చేయనున్నట్లు వెల్లడించారు. ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని డీసీసీ ఆక్షేపించారు.

## డబల్ ఓటింగ్ పై విచారణ జరిపించాలి



అక్షరకలం నల్గొండ

నల్గొండ నిడమనూరు మండలం, ఎర్రగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో జరిగిన డబుల్ ఓటింగ్ పై విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని సర్పంచ్ అభ్యర్థి దేశగాని బాలయ్య అధికారులను కోరారు. మంగళవారం నల్లగొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిడమనూరు మండలం ఎర్రగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి 13 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయానని తెలిపారు. మొదటి విడతలో 10మందికి పైగా చిన్నమాదారం గ్రామ పంచాయతీ, కనగల్ మండల పరిధిలో ఈనెల 11న ఓటుహక్కు వినియోగించుకున్న వారు మరలా మా గ్రామం ఎర్రాగూడెం లో 14 న జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారని అదేవిధంగా మరొక ఓటరు సోమోరిగూడెంలో ఓటుహక్కు వినియోగించుకొని తర్వాత మా గ్రామములో డబుల్ ఓటు వేశాడని తెలిపారు. మరో ఓటరు తిప్పర్తి మండలం గంగన్నపాలెం గ్రామములో 11 న ఓటుహక్కు వినియోగించుకున్న వారు మరలా మా గ్రామంలో 14న జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారని ఇలా 20 మంది ఓటర్లు వేర్వేరు ప్రదేశాల నుండి వచ్చి ఓటు వేయడంతో తాను ఓడిపోయానని తెలిపారు. వేర్వేరు ప్రదేశాల నుండి వచ్చిన వారి ఓట్లపై విచారణ జరిపించి, వారి ఓట్లు తొలగించి కౌంటింగ్ లేదా రీ పోలింగ్ చేయించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. కారేపల్లిలో పోలింగ్ కేంద్రంలో బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. సెక్షన్ 163 %దీఛీూ% యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.




## ఎన్.సి.డబ్ల్యూ.ఎ ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయింపు



మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 16 అక్షర కలం ప్రతినిధి:-

మందమర్రి ఏరియా సి.ఈ.ఆర్ క్లబ్ లో సింగరేణి ఎన్ సి డబ్ల్యూఏ ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్ మంగళవారం నిర్వహించారు.ఈ కౌన్సిలింగ్ కు మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలకు 112 క్వాటర్స్ ప్రకటించగా,200 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 29 మంది ఎన్.సి.డబ్ల్యూ.ఎ మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియా ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి వై పి ఎం ఆసిఫ్, ఓస్ పర్సనల్ డిపార్ట్ మెంట్ పాల్గొన్నారు.

## 9 గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు, 86 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు




మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 16 అక్షర కలం ప్రతినిధి:-


మందమర్రి మండలం లోని10 గ్రామపంచాయతీలు ఉండగా 9 గ్రామ పంచాయతీ లలో 11వేల 4 వందల 86 మంది ఓటర్లు ఓటు హక్కును 17వ, తేదీ బుధవారం వినియోగించుకోనున్నారు.180 మంది పోలింగ్ సిబ్బంది.శంకరపల్లి (ఎస్టీ) సర్పంచ్ అభ్యర్థి పెరుమాండ్ల వెంకటేశ్ ఏకగ్రీవం కావడంతో స్థానాలకు 37 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.86 వార్డు మెంబర్ స్థానాల్లో 21 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం కావడంతో65 వార్డు మెంబర్ స్థానాలకు 180 మంది వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి అభ్యర్థులు తమ భవిష్యత్తును పరీక్షించుకోనున్నారు.

## సింగరేణి సీఎండీ గా డి కృష్ణ భాస్కర్

సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరణ

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16:

సింగరేణి సంస్థ ప్రస్తుత సిఎండి ఎన్ బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సిఎండి (ఎఫ్ఏసి)గా దేవరకొండ కృష్ణ భాస్కర్ ను నియమిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం ఆయన హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత చైర్మన్ ఎన్ బలరామ్ నుండి ఆయన బాధ్యతలను తీసుకున్నారు. ఆయనకు సింగరేణి డైరెక్టర్లు, జీఎం లు ఘన స్వాగతం పలికారు. కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కార్యదర్శి గాను బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్ గా విధులు నిర్వహించారు. తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్ గానూ, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా వ్యవహరించారు.



## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### సిద్దిపేట్ పోలీస్ కమీషనర్ విజయ్ కుమార్


**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16 :**



ఎన్నికల నియమావళి నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయకుమార్ అన్నారు. మంగళవారం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విజయోత్సవ ప్రక్రియలో పటాకులు కాల్చరాదని విజయం సాధించిన తర్వాత అనుమతి లేని ర్యాలీలు నిర్వహించరాదన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారుల పనికి ఆటంకం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. మొదటి దశ ఎన్నికల రోజున ఎన్నికల నియమావళిని ఉల్లంఘనలకు పాల్పడినవారిపై 20 కేసులు, రెండవ దశ ఎన్నికల రోజున ఎన్నికల నియమావళిని ఉల్లంఘనలకు 13 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మూడవ దశ ఎన్నికలు జరుగుతున్న మండలంలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉన్నందున, ఒకే చోట ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడడానికి అనుమతి లేదన్నారు.

## ఎంజిఎన్ఆర్ఈజిఏ పేరు మార్పుకు వ్యతిరేకంగా ఢిల్లీలో గడ్డం వంశీకృష్ణ నిరసన

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16:**




ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజిఏ) పేరు మార్పును నిరసిస్తూ, పార్లమెంట్ లోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట మంగళవారం ఇతర కాంగ్రెస్ ఎంపీలతో కలసి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, ఎంజిఎన్ఆర్ఈజిఏ పథకంలోని మహాత్మా గాంధీ పేరు తొలగించాలనే ప్రయత్నం రాజ్యాంగంపై చేసిన దాడి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి వెన్నుముక్కగా రూపొందించిన ఈ పథకాన్ని రాజకీయ కారణాలతో బలహీనపరచాలనే ప్రయత్నాన్ని ప్రజలు అంగీకరించరని స్పష్టం చేశారు. ఎంజిఎన్ఆర్ఈజిఏ కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాదని, ఇది పేదలకు పని, గౌరవం, జీవన భద్రతకు హామీ ఇచ్చిన రాజ్యాంగ పరమైన హక్కు అని తెలిపారు. కోట్లాది కుటుంబాలకు ఉపాధి కల్పించి, సంక్షోభ కాలాల్లో ఆశగా నిలిచిన ఈ పథకం నుంచి గాంధీజీ పేరు తొలగించడం అంటే భారతదేశ ఆత్మపై దాడి చేయడమేనని వ్యాఖ్యానించారు. గాంధీజీ పేరు న్యాయం, శ్రమ, చివరి వరుసలో ఉన్న పేదవాడి ఆశకు ప్రతీక అని తెలుపుతూ,, స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తరువాత కూడా బీజేపీకి గాంధీజీ పేరంటే ఎందుకు భయం అని ప్రశ్నించారు. ఇది సంస్కరణ కాదని, రాజకీయ ప్రతీకారమని, ఇది పాలన కాదని, చరిత్రను చెరిపేయాలనే ప్రయత్నమని మండిపడ్డారు. ఎంజిఎన్ఆర్ఈజిఏ పై దాడి అంటే రాజ్యాంగంపై దాడే అని స్పష్టం చేస్తూ, గాంధీజీ విలువలను కాపాడేందుకు దేశం మొత్తం ప్రతిఘటిస్తుందని తెలిపారు.

## అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఇంచార్జ్ గా నంది రవీందర్‌కు పదోన్నతి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16:**




అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఇంచార్జ్ గా నంది రవీందర్ పదోన్నతి పొందిన సందర్భంగా మంగళవారం ఆయన కార్యాలయంలో న్యాయవాదులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, రవీందర్ న్యాయరంగంలో చూపిన అంకితభావం, నిజాయితీ, సమర్థతకు ఈ పదోన్నతి నిదర్శనమని తెలిపారు. ప్రాసిక్యూషన్ విభాగంలో తన విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ, న్యాయసేవలకు విశేషంగా దోహదపడుతున్న నంది రవీందర్ భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని న్యాయవాదులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజలింగు మోతె, రాజారమేష్, ఉమామహేశ్వరి, రజని, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న వాయు కాలుష్యానికి ప్రజల్లో అవగాహన

### తానే తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌పై పార్లమెంట్‌కు వచ్చిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16:**

దేశ రాజధాని ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయు కాలుష్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్వయంగా డిజైన్ చేసి తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌పై పార్లమెంట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, పర్యావరణహిత రవాణా వ్యవస్థల వినియోగమే కాలుష్య నివారణకు మార్గమని బలమైన సందేశం ఇచ్చారు. వాహనాల వల్ల పెరుగుతున్న కార్బన్ ఉద్గారాలే ఢిల్లీలో వాయు కాలుష్యానికి ప్రధాన కారణమని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ద్వారా ఇంధన వినియోగం తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు ముందుండి మార్పుకు దారితీయాలని, ప్రజలంతా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తాను తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌తో పార్లమెంట్‌కు రావడం ద్వారా స్వదేశీ సాంకేతికత, ఆవిష్కరణలు, యువత నైపుణ్యాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఎంపీ వంశీకృష్ణ చేసిన ఈ వినూత్న ప్రయత్నం రాజకీయ వర్గాలు, ప్రజల్లో విస్తృత చర్చకు దారితీస్తోంది.




# మక్తల్ పట్టణంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన ట్రైనీ కలెక్టర్







**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,16)**

మక్తల్ పట్టణంలోని పలు వార్డులలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మంగళ వారం ఉదయం పర్యవేక్షించారు. సోమవారం మక్తల్ మున్సిపాలిటీ కమిషనర్ గా ట్రైనీ కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన విషయం విదితమే. కాగా మూడు వారాలపాటు ట్రైనీ కలెక్టర్ మక్తల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. అందులో భాగంగానే సోమవారం కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఆయన మంగళవారమే కర్తవ్య నిర్వహణలో తనదైన శైలిలో ముందడుగు వేశారు. మంగళవారం ఉదయమే మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రాంతంలో పర్యటించి పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మురుగు కాలువల శుభ్రం, చెత్త సేకరణ,అంతర్గత రహదారుల పరిశుభ్రత పనులను చూసి, పారిశుద్ధ కార్మికులకు పలు సూచనలు చేశారు. పట్టణంలోని ప్రతీ వార్డులో పరిశుభ్రత పనులు మెరుగు పరచాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన మక్తల్ పట్టణంగా మార్చడానికి పట్టణ ప్రజల సహకారం అవసరం అని ఆయన తెలిపారు. మన ఇంటి వరకు పరిశుభ్రంగా ఉంటే చాలు అనే దోరణి వీడి, నా ఇల్లు, నా పరిసరాలు, నా వార్డు, నా పట్టణం పరి శుభ్రంగా ఉండాలని ప్రజలు భావించినప్పుడే మార్పు వస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్ పెక్టర్,జవాన్లు, కార్మికులు పాల్గొన్నారు.

# చివరి దశ ఎన్నికలు కూడా సమర్ధవంతంగా నిర్వహించాలి

### ఊట్కూరు,మక్తల్ డిస్ట్రిబ్యూషన్/ రిసెప్షన్ సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, డిసెంబర్,16)**





జిల్లాలో తొలి, రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా ముగించినట్లే చివరి విడత ఎన్నికల పోలింగ్ ను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం మూడో విడత ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్ కు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన ఉట్కూరు, మక్తల్ డిస్ట్రిబ్యూషన్/ రిసెప్షన్ సెంటర్లను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో తొలి, రెండో విడత ఎన్నికల పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగించడంలో అధికారులు, పోలింగ్ సిబ్బంది కృషి అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. అయితే చివరి దశలో ఎన్నికల పోలింగ్ జరిగే ఊట్కూరు మక్తల్, మాగనూరు, కృష్ణా నర్వ మండలాల పరిధిలో ఇటీవల జరిగిన రెండు విడతల పోలింగ్ బూత్ ల కంటే ఎక్కువ ఉన్నాయని, పోలింగ్ సిబ్బంది కూడా ఎక్కువగా నే ఉన్నారని, బుధవారం జరిగే పోలింగ్ లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. పోలింగ్ సామాగ్రి తీసుకున్న వెంటనే ముందుగా పీవోలు , ఓపివోలుబ్యాలెట్ పత్రాలను సరి చూసుకోవాలని, చెక్ లిస్టు లో ఉన్న సామాగ్రి అంతా ఉందో లేదో ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని సూచించారు. ఇతర జిల్లాలలో బ్యాలెట్ పత్రాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని, మన జిల్లాలో అలాంటి పొరపాటు జరగకుండా సిబ్బంది జాగ్రత్తగా పోటీలో ఉన్న అభ్యర్థులకు సరిపడా గుర్తులు ఉన్నాయా లేదా సరిగ్గా చెక్ చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఆమె పరిశీలించి, సామగ్రి పంపిణీ ప్రక్రియ సక్రమంగా సాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని, ఎన్నికల సిబ్బంది లతో మాట్లాడి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయే దారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, విధులకు హాజరై ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేస్తేనే స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు సాధ్యమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఫేస్ 1,2 ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని మూడో విడతల్లో జరిగే ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరుగుతాయని తెలిపారు. జిల్లాలోని కృష్ణ మాగనూరు మక్తల్ నర్వ ఊట్కూరు మండలాలలో జరిగే సర్పంచు వార్డు మెంబర్లు ఎన్నికకు ప్రణాళిక బద్ధంగా రూట్ మ్యాప్ తయారుచేసినట్లు తెలిపారు. కృష్ణాలో 21847 మాగనూరులో 19145 మక్తల్ లో 43,701 నర్వలో 26,175 ఊట్కూరులో 41,780 మొత్తం 1,52,648 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పిఓపిఓ లు 25 86 మంది 32 మంది జోనల్ ఆఫీసర్లు 29 మంది రోడ్డు ఆఫీసర్లు నియమించినట్లు జిల్లాలో 52 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు 1083 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని ఆమె వెల్లడించారు.

# విద్యార్థుల్లో సంస్కృతి, సాంప్రదాయలను పెంపొందించేదుకే "లైన్స్ క్వెస్ట్"- కొండపల్లి రేణుక

### - లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ.

**అక్షర కలం/ సత్తుపల్లి**

విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంచటానికి,విద్యార్థుల సర్వతోముఖి, అభివృద్ధి ధ్యేయంగా "లైన్స్ క్వెస్ట్ " నిర్వహిస్తున్నట్లు శిక్షకురాలు కొండపల్లి రేణుక అన్నారు. సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కేపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. సత్తుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రమేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో రేణుక మాట్లాడుతూ....విలువలతో కూడిన విద్య అందించాలనే లక్ష్యంతో...ఇంట, బయట విద్యార్థుల ప్రవర్తనను మెరుగుపరచడం ద్వారా భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలనే లక్ష్యంతో...అనేక సంవత్సరాలుగా టీచర్లకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులలో ఆత్మవిశ్వాసం ,స్నేహ సంబంధాలు, కుటుంబ సంబంధాలు , లక్ష్యాలు పెంపొందించడానికి రెండు రోజులపాటు ఉపాధ్యాయులకు జరిగే కార్యక్రమం శిక్షణ కార్యక్రమం వారికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రిసైడింగ్ ఆఫీసర్ గా వ్యవహరించిన ప్రవేట్ స్కూల్స్ సంఘ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ...విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తయారు చేయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రాంతంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, లైన్స్ క్లబ్ జిఈటి గవర్నర్ మండపాటి ప్రభాకర్ రెడ్డి, జంగా సత్యనారాయణ, పెనుగొండ రమేష్, ప్రిన్సిపాల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కన్మనూరు గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా :

**– కన్మనూరు గ్రామ సర్పంచ్ అంకిత సురేందర్ గౌడ్ :**

(అక్షర కలం,నారాయణపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 16,)





నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ని కన్మనూరు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని కన్మనూరు గ్రామ సర్పంచ్ అంకిత సురేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కన్మనూరు గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలోని వార్డులో సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. గ్రామంలో డ్రైనేజీలు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, తాగునీటి సమస్య, తీర్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. కన్మనూరు గ్రామ సర్పంచ్ గా తనకు అవకాశం ఇచ్చిన కన్మనూర్ గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. ఈ సమావేశంలో కన్మనూరు గ్రామ ఉపసర్పంచ్ రవి కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు పి రవి , రామేశ్వరమ్మ, హరికాంత్ రెడ్డి, అనిత ,మల్లేష్, ఉమా, వరప్రసాద్, పాల్గొన్నారు.

# ఎక్లాస్పూర్ గ్రామ సర్పంచ్ పి. హనుమంత్ రెడ్డి ఘన విజయం.

**– దశలవారీగా గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా:**



(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 16,)

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలో గల ఏక్లాస్పూర్ గ్రామ సర్పంచ్గా ఎన్నికైన పి. హనుమంత్ రెడ్డికి గ్రామస్తుల ఆధ్వర్యంలో పూలమాలతో శాలువాలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం నాడు గ్రామంలో స్థానిక విలేకరులతో ఈ సందర్భంగా సర్పంచ్ పి. హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుద్ధ పనులు, ఇందిరమ్మ గృహాలను, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో ఏక్లాస్పూర్ గ్రామానికి ఇందిరమ్మ నూతన గృహాల మంజూరుకు కృషి చేస్తానన్నారు. గ్రామ సమస్యలను గ్రామ ప్రజలు తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎక్లాస్పూర్ గ్రామ సర్పంచ్గా తనను ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.ఈ సమావేశంలో ఎక్లాస్పూర్ గ్రామ ఉపసర్పంచ్ రామేశ్వరమ్మ,వార్డు సభ్యులు, ఉస్మాన్ ,మహేష్, భాగ్యలక్ష్మి ,సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# గున్ముకుల గ్రామ సర్పంచ్, ఉప సర్పంచులకు ఘన సన్మానం :

(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 16,)

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గునుముకుల అనంతమ్మ, ఉప సర్పంచ్ గుండు నరసింహులకు గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ






సందర్భంగా గ్రామ సర్పంచ్ అనంతమ్మ అయ్యప్ప రెడ్డి, ఉప సర్పంచ్ గుండు నర్సింలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గ్రామ సర్పంచుగా ఎన్నుకున్నందుకు గునుముక్కల గ్రామ ప్రజలకు గ్రామ యువకులకు మహిళా సంఘాల గ్రామ సర్పంచుగా ఎన్నుకున్నందుకు గునుముక్కల గ్రామ ప్రజలకు గ్రామ యువకులకు, మహిళా సంఘాల నాయకులకు, గ్రామ యువకులకు గ్రామ పెద్దలకు ఆయా పార్టీ నాయకులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు జి. సత్తెమ్మ, బి రాజు, కొండ వెంకటమ్మ, నరసింహారెడ్డి, ఎం అంజయ్య, నారాయణరెడ్డి, బాలయ్య గౌడ్,అడివిప్ప, వెంకట రాములు, క్రాంతి కుమార్, ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి, బాల్ రెడ్డి, మరాఠి రవినాగరాజు, గౌడు, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**మూడవ విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి**

**నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలి**

**ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ**

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు**

**సింగరేణి మండలం కారేపల్లి జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



మూడవ విడత గ్రామాల్లో పోలింగ్ ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లాలో డిసెంబర్ 17న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా సింగరేణి మండలం కారేపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. కేంద్రంలో ఆర్.వో. లు, పోలింగ్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. డిసెంబర్ 17 బుధవారం మూడవ విడతలో జిల్లా నందు ఏడు మండలాలు సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, సింగరేణి, ఏన్కూర్ పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ సరళిని, బ్యాలెంట్ పేపర్ ను బ్యాలెట్ బాక్స్ లో ఓటర్ల వేసే విధానాన్ని ఖచ్చితంగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని, జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని, ఎక్కడ తొందరపాటు లేకుండా ఆర్ఓ పూర్తి భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు



ప్రశాంతమైన వాతావరణంలో ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్క ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ అన్నారు.పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీసిఈవో దీక్షారైనా, మండల ప్రత్యేక అధికారులు రాజేశ్వరి, చందన్ కుమార్, సింగరేణి మండల తహసీల్దార్ రమేష్, యంపిడివో శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు రండి..

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఆహ్వానించిన భద్రాచలం ఆలయ ఈవో**

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

జనవరి 29, 30 తేదీల్లో భద్రాచలంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌కు మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దామోదర్ రావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా



కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో ఆలయ ఈఓ దామోదర్ రావు, న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను సన్మానించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.భక్తులకు తాగునీరు, వసతి, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల సమన్వయంతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను భక్తులు మెచ్చేలా ఘనంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

**కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన ప్రజాప్రతినిధులను కలవనున్న మంత్రి**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు బుధవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కలుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన ప్రజా ప్రతినిధులు అందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.అదేవిధంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలకు కూడా మంత్రి అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# భద్రాచలం క్రీడాకారుల సత్తా ..జివి రామిరెడ్డి

అక్షర కలం/ భద్రాచలం

ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన క్రీడాకారులకు ఎనిమిది పతకాలు సాధించినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్



జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి తెలిపారు. మాస్టర్ ఒక్కటో వ కేటగిరిలో అరవై ఆరు విభాగంలో డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కు రజిత పతకం, కోమండ్ల వేణు కు కాంస్య పతకం, మాస్టర్ రెండో వ కేటగిరీలో అరవై ఆరు కేజీల విభాగంలో పొట్లపల్లి రామకృష్ణ కు కాంస్య పతకం, మాస్టర్ నాలుగో వ కేటగిరీలో డెబ్బై నాలుగు విభాగంలో డివి శంకర్రావుకు బంగారు పతకం , మాస్టర్ రెండో వ కేటగిరిలో డెబ్బై నాలుగు కేజీలు విభాగంలో రజిత పథకం మాస్టర్ ఒక్కటో వ విభాగంలో భోగాల వీరారెడ్డి కు కాంస్య పతకం, మరియు మహిళల కేటగిరిలో జూనియర్స్ విభాగంలో, డెబ్బై ఆరు కేజీల విభాగంలో, మామిడి భూమిక కు బంగారు పతకము, అరవై తొమ్మిదో వ విభాగములో దొడ్డపనేని మేఘనా చౌదరి కు రజిత పతకం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులు మాట్లాడుతూ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి కటోర శిక్షణ వలన ఈ విజయం సాధ్యమైనట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి మల్లేష్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రముఖులు, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.



## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.. ఏర్పుల వెంకటేష్

వలిగొండ అక్షరకలం



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల వెంకటేష్ అఖండ విజయం సాధించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేముల కొండ గ్రామ ప్రజలు నన్ను గుర్తించి గ్రామానికి సేవ చేసే అదృష్టం కల్పించినందుకు వేముల కొండ గ్రామ ప్రజలకు నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. నిరంతరం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నేను మార్కెట్ యార్డు హాస్పటల్, స్కూల్ ప్రహరి గోడ, సిసి కెమెరాలు, ఇల్లు లేని ప్రతి పేద వారికి ఇల్లు గ్రామంలో సమస్య సిసి రోడ్ల, డ్రైనేజ్, వీధిలైట్లు,రేషన్ కార్డులు, పింఛన్లు ఇప్పిస్తాను గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను నా సమస్యగా అనుకోని ముందుండి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాడిగళ్ల రవి, పులిపలుపుల రాములు,ఎస్కే. రసూల్, కేశిరెడ్డి నిరంజని రెడ్డి, ఇంజమూరి శ్రీను కడిగండ్ల నరసింహ, బండ శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి అభ్యర్థులను సన్మానించిన బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు.



అక్షరకలం నాంపల్లి

మహ్మదపురం గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన శ్రీ బొమ్ము సంతోష- చంద్రశేఖర్ గార్లను మరియు వార్డు సభ్యులను...చిట్టంపహాడ్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన శ్రీమతి కొర్రె దేవేంద్ర- సైదులు గార్లని మరియు వార్డు సభ్యులను...మల్లపూరాజుపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన శ్రీమతి మట్టిపల్లి మణిమాల శ్రీశైలం గార్లను మరియు వార్డు సభ్యులను...తిరుమలిగిరి గ్రామంలో సర్పంచ్ గెలుపులో క్రియాశీలకంగా పనిచేసిన వారిని...వారి గ్రామాల్లో కలిసి అభినందించి,సన్మానించిన బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీ డాఎం నాగం వర్షిత్ రెడ్డి ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందడం కోసం కావాల్సిన నిధులను అందిస్తున్న విషయాన్ని గుర్తించుకోవాలని కోరుతున్నాను. మన గ్రామాలాభివృద్ధికై మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులని గుర్తు చేశారు.రైతు వేదిక నిర్మాణానికి,పల్లె ప్రకృతి వనానికి, స్మశాన వాటికకు,నర్సరీలకు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు,ఇంటింటికీ మరుగుదొడ్ల నిర్మాణాలు,పేదలు కట్టుకునే ఇంటికి ఆర్థిక సాయం,రైతులకు ఒక్కో ఎకరా ఎరువుల సబ్సిడీ కింద, ఉచిత బియ్యం, ఉచిత గ్యాస్ కనెక్షన్, ప్రతి సిలిండర్ పై సబ్సిడీలు ఇవి కాకుండా ప్రతీ గ్రామపంచాయతీలో వెలిగే వీధి దీపాలు,హైమాస్ట్ లైట్లు,ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పని, ప్రతి ఊర్లో ప్రధానమంత్రి సడక్ యోజన, సీఐఆర్ఎఫ్ ద్వారా రోడ్ల, రూపాయి ఖర్చు లేకుండా బ్యాంక్ ఖాతా తెరిపించడం, సంక్షేమ పథకాల నగదును నేరుగా జమ చేయడం, గ్రామ పంచాయతీ భవనాలకు నిధులు, అంగన్వాడీలకు సైతం నిధులు ఇస్తున్నది మోదీ ప్రభుత్వమే అని గుర్తు చేశారు.రేపు నల్గొండ జిల్లాలో జరిగే మూడవ విడత దేవరకొండ డివిజన్ లో జరిగే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలనిమరోపక్క రెండేళ్ల పాలనలో గ్రామ పంచాయతీలకు నయా పైసా ఇవ్వకుండా కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ ను నమ్మి మోసపోవద్దని కోరుతున్నాను. 'రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పైసలు లేవు, నన్ను కోసినా నయాపైసా రాదు' అని సాక్ష్యత్తు ముఖ్యమంత్రే చెప్పాక కూడా కాంగ్రెస్ ను ఎలా నమ్మగలం. ఇంకోపక్క పదేళ్ల పాటు గ్రామ పంచాయతీలకు రూపాయి ఇవ్వకుండా, సర్పంచులను గోస పెట్టి, చివరకు చావులకు కారణమైన బీఆర్ఎస్ ను నమ్మడం అంటే మరోసారి మోసపోవడమే అవుతుంది. కాబట్టి గ్రామాల అభివృద్ధి బిజెపితో తప్ప కాంగ్రెస్, బీఆర్ఎస్ వల్ల కాదన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాంపల్లి మండల అధ్యక్షులు శ్రీ దాచేపల్లి నర్సింహా గారు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ పకీర్ మోహన్ రెడ్డి , నల్గొండ పట్టణ 2 టౌన్ అధ్యక్షులు శ్రీ మిర్యాల వెంకటేశం, జిల్లా నాయకులు శ్రీ పాశం శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు శ్రీ పిన్నింటి నరేందర్ రెడ్డి , మండల బిజెపి నాయకులు శ్రీ శ్రీకాంత్, శ్రీ సతీష్ , శ్రీ గిరి మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటపురం సర్పంచ్ గా విజయం సాధించిన కర్నకంటి కమలమ్మ యాదయ్య

వలిగొండ అక్షరకలం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కర్నకంటి కమలమ్మ యాదయ్య సిపిఎం, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా గెలుపొందారు. అనంతరం సర్పంచిగా గెలుపొందిన కర్ణకంటి కమలమ్మ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా విజయానికి సహకరించిన నాయకులు కార్యకర్తలకు గ్రామ ప్రజలు ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో గెలిపించినందుకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి గ్రామ ప్రజలు నాయకుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని నాశక్తి వంచన లేకుండా పనిచేస్తానని



ఆమె గ్రామ ప్రజలకు తెలిపారు. గ్రామ ఉపసర్పంచిగా పోలబోయిన మమత లింగస్వామిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త నరసింహ, జట్టి నరేష్, కోసన మచ్చగిరి, జాల ఉశయ్య, జక్కుల మచ్చగిరి, దామోదర్ రెడ్డి, కర్నకంటి అయిలయ్య, యాదయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడో విడతకు "సర్వం సిద్ధం"

-నేడు 227 గ్రామ పంచాయతీలు 1603 వార్డులకు పోలింగ్

-42 గ్రామపంచాయతీలు 596 వార్డులు ఏకగ్రీవం

-81 మంది స్టేజి వన్ ఆర్వోలు, 81 మంది స్టేజి వన్ ఏఆర్ఓలు

-9 మంది ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, స్టేజ్ టు ఆర్వోలుగా 300 మంది నియామకం

- 40 మంది జిల్లా అధికారుల నియామకం

-చిత్తశుద్ధితో, పారదర్శకంగా ఎన్నికలు జరగాలి

రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభం కావాలి

-2:15 గంటల తర్వాత కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతి లేదు

- స్పష్టం చేసిన జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను చిత్తశుద్ధితో, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి పోలింగ్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె దేవరకొండ డివిజన్, కొండమల్లేపల్లి లో ఏర్పాటుచేసిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల డిఆర్సి సెంటర్ ను సందర్శించి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఆర్ఓ కు పలు సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని, పోలింగ్ కేంద్రాలను ముందే చూసుకోవాలని, పోలింగేంద్రంలో సరైన





విధంగా లైటింగ్ ఉండేలా చూడాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీల దగ్గర ఏర్పాటు చేయవద్దని చెప్పారు. ముగ్గురికి మించి ఓటర్లు పోలింగ్ బూతులో ఉండరాదన్నారు. కౌంటింగ్ కు సంబంధించి సూచనలు చేస్తూ ఎట్టి పరిస్థితుల్లో





మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కావాలని, ఇందుకుగాను కౌంటింగ్ ఏర్పాట్లు ముందే చూసుకోవాలన్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్నచోట ఎక్కువ మంది ఏజెంట్లను నియమించుకునేలా అభ్యర్థులకు ముందే తెలియజేయాలని, 2:15 గంటల తర్వాత కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా అభ్యర్థి రేకౌంటింగ్ చేయదలిస్తే కౌంటింగ్ పూర్తయిన 15 నిమిషాల లోపే రాతపూర్వకంగా ఆర్ ఓ కు దరఖాస్తు ఇవ్వాలని, ఆర్ఓ నిర్ణయం పైనే రీకౌంటింగ్ ఆధారపడి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని 80 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, తక్కిన వాటిలో వీడియోగ్రఫీ చేయిస్తున్నామని అన్నారు. స్టాట్యూటరీ,నాన్ స్టాట్యూటరీ మెటీరియల్సు ఎంపీడీవోలు ఎస్టిఓ లో జమ చేసే వరకు బాధ్యత తీసుకోవాలని చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు ఎక్కువ సిబ్బందిని నియమించడం జరిగిందని, ఎన్నికలు నియమ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. కాగా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు 269 పోలింగ్ కేంద్రాలలో 2206 వార్డులలో జరగనున్నాయి. ఇందులో 7 వార్డులకు ఎలాంటి నామినేషన్లు రాలేదని 42 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా, 596 వార్డులు ఏకగ్రీవమయాయని కలెక్టర్ వెల్లడించారు. ఏకగ్రీవాల అనంతరం 227 గ్రామ పంచాయతీలకు, 1603 వార్డులకు పోలింగ్ జరగనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.226 పోలింగ్ లొకేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 81 మంది స్టేజి వన్ ఆర్వోలు, మరో 81 మంది స్టేజి వన్ ఏ ఆర్ ఓ లు, 9 మంది ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, స్టేజ్ టు ఆర్వోలుగా 300 మందిని నియమించడం జరిగిందని స్పష్టం చేశారు. 52 మంది జోనల్ ఆఫీసర్లు, 83 మంది రూట్ ఆఫీసర్లు, 2647 మంది పిఓలు, 2959 మంది ఇతర పిఓలను నియమించామని, 236 గ్రామపంచాయతీలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేశామని, 89 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని ఆమె వెల్లడించారు. 2647 బ్యాలెట్ బాక్స్ లు ఏర్పాటు చేశామని, 227 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అభ్యర్థులతో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు సవ్యంగా నిర్వహించేందుకు 40 మంది జిల్లా అధికారులను సైతం నియమించినట్లు వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,దేవరకొండస్ ఆర్డిఓ రమణారెడ్డి ,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, కొండపల్లి ప్రత్యేక అధికారి విజయేందర్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ఉన్నారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

- ఎన్నికల నేపథ్యం లో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్ ) అమలు

పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

-విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

-ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకువాలి

-జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

అక్షరకలం నల్గొండ

జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా యస్పి శరత్ చంద్ర పవర్ తెలిపారు.దేవరకొండ నందు సిబ్బందికి ఎన్నికల విధులపై బ్రీఫింగ్ కార్యక్రమం లో మాట్లాడుతూ నేడు మూడో విడత దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ, చింతపల్లి,కొండమల్లేపల్లి, డిండి,చందంపేట,గుడిపల్లి, గుర్రంపోడు, నేరేడుకొమ్ము, పిఏ పల్లి, మొత్తం 09 మండలాల్లోని 269 గ్రామ పంచాయితీలలో 2206 పోలింగ్ కేంద్రాలలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి మండలానికి ఒక డియస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకుని పరిష్కరించుటకు సీఐ, ఎస్ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ



వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన,రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగార్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, గొడవలు, అల్లర్లు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వారి పైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు. జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్పీ గారు సూచించారు.

## 144 సెక్షన్ అమలు....

ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఐదుగురు అంతకంటే ఎక్కువ గుమికూడరాదని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు.

ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం, డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి నిబద్ధతతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఏవైనా సమస్య తలెత్తినట్లైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఏ వ్యక్తికి గాని, పార్టీకి గాని మద్దతు ఇచ్చినట్లు దృష్టికి వస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

# ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వద్దు

– నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

–జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక

–టెలికాన్ఫరెన్స్ లో అధికారులకు పలు సూచనలు

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

గ్రామపంచాయతీ చివరి విడత ఎన్నికలను ఆషామాషీ గా తీసుకోవద్దని, ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న దేవరకొండ డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు,రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ దేవరకొండ ఆర్డిఓ, డిపిఓ, జెడ్పి సీఈఓ లతో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించే విషయమై టేలికాన్ఫరెన్స్ నిర్వహించారు.కొంత మంది ఆర్ఓ ల నిర్లక్ష్యం కారణంగా మొదటి, రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో అక్కడక్కడ ఇబ్బందులు తలెత్తాయని ఈ విడత అలాంటి సమస్యలు రాకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు.



పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల ఏర్పాటు, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటనలో ఆర్ ఓ లు ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పోలింగ్, కౌంటింగ్ నిర్వహణలో లోపాలు కనిపిస్తే సంబంధిత ఆర్ ఓ, ఎంపీడీవోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీడీవోలు మరోసారి వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రం లే అవుట్ ను పరిశీలించుకోవాలన్నారు. ఓటింగ్ జరిగే సమయంలో పోలింగ్ బూతులో ముగ్గురికి మించి ఉండరాదని, మహిళలు, పురుషులకు వేరువేరుగా క్యూ లైన్లు ఉండాలని ,ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీలకు దగ్గరగా ఏర్పాటు చేయవద్దని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగిసిన పిదప మధ్యాహ్నం 2 గంటలకు తప్పనిసరిగా ఓట్ల లెక్కింపును ప్రారంభించాలని చెప్పారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో 85% వెబ్ క్యాసింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, తక్కిన వాటిలో వీడియోగ్రఫీ చేయించాలని ఆదేశించారు. కౌంటింగ్ సందర్భంగా ఎక్కడ సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా రీ కౌంటింగ్ అవసరమైతే జాగ్రత్తగా నిర్వహించాలని, రిటర్నింగ్ అధికారులు స్టాచుటరీ, నాన్ స్టాట్యూటరీ మెటీరియల్ ను భద్రంగా తమ దగ్గరే ఉంచుకోవాలని ,ఎట్టి పరిస్థితుల్లో మెటీరియల్ బయటికి రాకూడదన్నారు. రీకౌంటింగ్ నిర్వహించే బాధ్యత పూర్తిగా ఆర్ ఓ నిర్ణయం పైన ఆధారపడి ఉంటుందని అన్నారు. కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఫలితాల ప్రకటనలో అనవసరంగా జాప్యం చేయవద్దని చెప్పారు. స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ మెటీరియల్ పూర్తిగా వారి కస్టడీలో ఉంచుకోవడం ఆరో బాధ్యత అని తెలిపారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ సవ్యంగా నిర్వహించేందుకు జిల్లాలోని ఇతర ఆర్డీవోలతోపాటు, స్పెషల్ అధికారులు ,జిల్లా అధికారులను సైతం ఆయా మండలాలకు నియమించినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ సందర్భంగా రెవెన్యూ. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మూడవ విడత ఎన్నికల నిర్వహణపై పలు సూచనలు చేశారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సిఈఓ శ్రీనివాసరావ్ మాట్లాడారు.

# బాధ్యులు కాని వారిని సస్పెన్షన్ చేయడాన్ని ఖండిస్తున్నాం

టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

తప్పిదానికి బాధ్యులు కానటువంటి పివో లను సెస్పెన్షన్ చేయడాన్న టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే 10 మంది పిఓ ల సస్పెన్షను తొలగించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.శ్రీనివాసా చారి, పెరుమాళ్ళ వెంకటేశంలు మంగళవారం ఒక ప్రకటనలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ను కోరారు. గ్రామ పంచాయితీ చినకాపర్తి సర్పంచ్ ఎన్నికలలో పోలింగ్, కౌంటింగ్ అన్ని సక్రమంగా నిర్వహించారని స్వయంగా జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ గారే ప్రకటించారు. సర్పంచ్ ఎన్నికల్లో ఒక అభ్యర్థి బ్యాలెట్ పత్రాలు కొన్ని పొరపాటున కౌంటింగ్ కేంద్రంలోనే వదిలేశారని ఆర్వో, 10 మంది పిఓ లను సస్పెన్షన్ చేశారు. సర్పంచ్ బ్యాలెట్ పత్రాలను బద్రపరచుకోవలసినది ఆర్వో బాధ్యత అయితే పోలింగ్ విధులు, కౌంటింగ్ విధులు సక్రమంగా నిర్వహించిన ప్రిసైడింగ్ అధికారులను సస్పెండ్ చేయడం సరైనది కాదు. ఈ చర్య వల్ల, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయు లందరు భయాందోళనకు, మానసిక క్షోభకు గురౌతున్నారు. తప్పిదానికి బాధ్యులు కానటువంటి పివో లను సెస్పెన్షన్ చేయడాన్న టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తూ వెంటనే పిఓ ల సస్పెన్షను తొలగించాలని కోరారు.

# గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కోసన లక్ష్మమ్మ కిష్టయ్య



ఆత్మకూరు (ఎం) అక్షరకలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బల్లపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోసన లక్ష్మమ్మ కిష్టయ్య నాలుగో సారి అఖండ విజయం సాధించారు. లక్ష్మమ్మ కిష్టయ్య మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి గెలిపించిన తిమ్మాపురం గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నాలుగోసారి కూడా నన్ను గుర్తించి గ్రామానికి సేవ చేసే అదృష్టం కల్పించినందుకు తిమ్మాపురం గ్రామ ప్రజలకు శిరస్సువంచి పాదాభివంధనం చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో ఇల్లు లేని ప్రతి పేద వారికి ఇల్లు ఇప్పిస్తానని, గ్రామంలో ఉన్న సమస్య సిసిరోడ్లు, డ్రైనేజ్, వీధిలైట్లు,రేషన్ కార్డులు, పింఛన్లు లేనివారికి ఇప్పిస్తాను. గ్రామంలో ఉన్న ప్రతి సమస్య నా సమస్య అనుకోని ప్రతి ఒక్కరికి సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంజయ్య, ఉపాధ్యక్షులు మల్లయ్య, పద్మ, నరసింహ చారి, భాగ్యమ్మ అండమ్మ, సరిత, ధనమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఎన్నికలపై నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఎన్నికల సిబ్బంది పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షరకలం సూర్యాపేట

జిల్లాలో డిసెంబర్ 17 న నిర్వహించే మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మంగళవారం గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు, మఠంపల్లి, హుజూర్నగర్ మండలాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హుజూర్నగర్ డివిజన్ పరిధిలోని హుజూర్నగర్, మఠంపల్లి,మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు మండలాల పరిధిలోని 146 గ్రామపంచాయతీ సర్పంచ్ లకు,1318 వార్డు సభ్యులకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వగా 22 సర్పంచులు ,257 వార్డు సభ్యులు ఏకగ్రీవం అవ్వడంతో డిసెంబర్ 17 తేదీన 124 గ్రామపంచాయతీలకు, 1061 వార్డు సభ్యులకు 1176 పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు పోలింగ్ సామాగ్రి అంతా తీసుకున్నారో లేరో మరోసారి పరిశీలించుకోవాలని, కొన్నిచోట్ల సర్పంచులు ఏకగ్రీవమైన చోట వార్డులకు ఎన్నిక జరగుతుందని, వార్డు సభ్యులు ఏకగ్రీవమైన చోట సర్పంచుకు ఎన్నిక ఉంటుంది కాబట్టి బ్యాలెట్ పేపర్లు తీసుకునే విషయంలో ఆర్వో అలాగే ఎన్నికల సిబ్బంది చాలా జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. పోలీస్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి అలాగే ఎంపీడీవోకి సమాచారం అందిస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా వారి యొక్క గుర్తులు జాగ్రత్తగా అతికించి పోలింగ్ కేంద్రం ముందు ప్రదర్శించాలని సూచించారు. పోలింగ్ ఉదయం 7:00 గంటల నుండి ఈ మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని ఒకవేళ మధ్యాహ్నం 1:00 గంట కన్నా ముందే ఏదైనా ఒక పోలింగ్ కేంద్రంలో 100% పోలింగ్ నమోదైనప్పటికీ మధ్యాహ్నం 1:00 గంట వరకు పోలింగ్ బ్యాలెట్ బాక్స్ సీల్ చేయరాదని, ఫారంలు నింపరాదని ఒకవేళ ముందే పూర్తి అయిందని బ్యాలెట్ బాక్స్





సీల్ చేసి, ఫారంలు నింపితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. మధ్యాహ్నం 1:00 గంట తర్వాత పోలింగ్ కేంద్ర ప్రాంగణంలో ఎవరైనా ఓటర్లు ఉంటే వారికి చివరి నుండి వరుస క్రమంలో టోకెన్లు జారీ చేసి అందరు ఓటేసిన తర్వాతే పోలింగ్ ముగింపు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం వేరువేరు చోట్ల ఏర్పాటు చేస్తే బ్యాలెట్ బాక్స్ లను పోలీస్ భద్రతతో వాహనం ద్వారా తరలించాలని ఆదేశించారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి లెక్కింపు ప్రక్రియ నిర్వహించేటప్పుడు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని,అప్పటినుండి ఎన్నిక ఫలితాలు పూర్తయ్యేంతవరకు అలాగే ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి అయ్యేవరకు వీడియో గ్రఫీ చేయాలని అన్నారు. సందేహం ఉన్న ఓట్లపై నిర్ణయం వచ్చిన తర్వాతే లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని సర్పంచ్ ఓట్లు లెక్కింపు పూర్తయిన వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేలా మొదటి నోటీస్ ఇవ్వాలని, అప్పుడు సాధ్యం కాకపోతే తదుపరి రెండవ నోటీస్ జారీ చేసి డిసెంబర్ 18 న కోరం ఏర్పడితే ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని రెండోసారి కూడా ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించుటకు సాధ్యం కాకపోతే డిసెంబర్ 18 న మధ్యాహ్నం మూడవ నోటిస్ జారీ చేసి కోరం లేకుండానే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించుకోవచ్చు అని తెలిపారు.ఎక్కువ ఓట్లు ఉన్నచోట ఆర్వో లకి సహాయం చేయుట కొరకు ఏఆర్వోలను నియమించి ఎన్నికల కమిషన్ సూచనల మేరకు రెండు, మూడు టేబుల్స్ ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత గానీ,రీకౌటింగ్ చేసేటప్పుడు గానీ జిల్లా ఎన్నికల విభాగం అనుమతితో ఎన్నికల ఫలితాలు ప్రకటించాలని అలాగే రికౌంటింగ్ చేయాలని సూచించారు. రీకౌంటింగ్ చేసేటప్పుడు రివేరిఫికేషన్ చేయరాదని కేవలం ఓట్లు మాత్రమే లెక్కించాలని సూచించారు..ఎన్నికల నిర్వహించే గ్రామాలలో శాంతి భద్రత విషయంలో,పోలింగ్ విషయంలో ఏమైనా గందరగోళ పరిస్థితి ఏర్పడినా, అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పై అధికారులు తెలియజేయాలని సూచించారు గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ఎన్నికల సిబ్బందికి సహకరించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేయటం బాధ్యతగా భావించి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఫలితాలు వెల్లడించిన తర్వాత ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, బాణా సంచాలు కాల్చటం లాంటివి చేయకుండా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే విధంగా అభ్యర్థులు, అధికారులు, ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట ఎంపీడీవోలు సరోజ,సోమ సుందర్ రెడ్డి,లక్ష్మి, జగదీశ్, సుమంత్ తహసిల్దారులు స్రవంతి,సైదులు,కమలాకర్, మంగా,కవిత ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తప్పు చేస్తే కఠిన చర్యలు

తప్పులకు ఆస్కారం లేకుండా ఎన్నికల నిర్వహణ జరగాలి

–పోలింగ్ బూత్ లో ముగ్గురు కంటే మించి ఓటర్లు ఉండకూడదు

–జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోలింగ్ సిబ్బందికి సూచించారు.మంగళవారం ఆమె దేవరకొండ లో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన డిఆర్సి కేంద్రాన్ని సందర్శించారు.ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని, పోలింగ్ సిబ్బంది సకాలంలో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను చేరుకొని అవసరమైన ఏర్పాట్లు ముందే చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికలలో తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, ముఖ్యంగా పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీలకు దూరంగా ఏర్పాటు చేయాలని, అలాగే సరైన విధంగా వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ బూత్ లో ముగ్గురు కంటే మించి ఓటర్లు ఉండకూడదని తెలిపారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు తప్పనిసరిగా ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని, లెక్కింపు పూర్తయిన తర్వాత ఎన్నికల ఫలితాలను వెంటనే ప్రకటించాలన్నారు. పోలైన బ్యాలెట్ల తో పాటు, పోల్ కానీ బ్యాలెట్లు సైతం పూర్తిగా కాపాడే బాధ్యత స్టేజ్ 2 ఆర్ఓ లపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమె టెండర్ ఓట్ల ప్రాముఖ్యతను, టెండర్ ఓట్ల ప్రక్రియ విధానాన్ని తెలియజేశారు. పోలింగ్ కేంద్రం లే అవుట్ పరిశీలించిన తర్వాత అతిపెద్ద రెండవ గదిని కౌంటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏజెంట్లకు కౌంటింగ్ టేబుల్ కి మధ్యలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా కౌంటింగ్ పూర్తిచేయాలని, కౌంటింగ్ లో జాప్యం జరిగితే చీకటి పడి తప్పులు జరిగేందుకు ఆస్కారం ఉందని, అందువల్ల కౌంటింగ్ కు సాధ్యమైనన్ని ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రహరీ లేకుంటే తాత్కాలిక కంచె వేసుకోవాలని, సాధ్యమైనంత త్వరగా ఎన్నికలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పోలింగ్, కౌంటింగ్ లపై సూచనలు చేశారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, డిపిఓ వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాస రావు, ఇతర అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె పోలింగ్ సిబ్బంది దగ్గరకు వెళ్లి వారితో మాట్లాడడమే కాకుండా బ్యాలెట్ బాక్సులను ఓపెన్ చేయించారు. అంతకు ముందు ఆర్డిఓ కార్యాలయంలో 17 న జరగనున్న 3 వ విడత ఎన్నికలకు ఆయా మండలాలకు కేటాయించే జిల్లా అధికారులు, ప్రత్యేకధికారుల, ఎంపిఓ ల నియామకం పై చర్చించారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955